అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :05 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 07 - సెప్టెంబర్- 2025

# 13న మరో అల్పపీడనం!

### నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
### అల్పపీడనం ప్రభావంతో ఈ నెలాఖరు వరకు విస్తారంగా వర్షాలు
### రాబోయే 4 రోజులు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు



అమరావతి : బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, మిగతా..2లో

# రేపు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

### చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
### భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం
### ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు
### ఎల్లుండి ఉదయం నుంచి యథావిధిగా దర్శనాలు
### ప్రయాణ ప్రణాళికలు మార్చుకోవాలని భక్తులకు టీటీడీ సూచన



తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు 15 గంటల పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, మిగతా..2లో

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు
# కొత్త ఊపు



- యువతలోని సృజనను షార్ట్ ఫిల్మ్‌లు వెలికి తీస్తున్నాయన్న నిమ్మల
- లఘు చిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తున్నాయని వ్యాఖ్య
- షార్ట్ ఫిల్మ్‌లు కొత్త టాలెంట్‌కు మంచి అవకాశమన్న మంత్రి

అమరావతి : చేతిలో స్మార్ట్‌ఫోన్ వచ్చిన తర్వాత షార్ట్ ఫిల్మ్‌లకు విపరీతమైన ఆదరణ పెరిగిందని, అవి నేటి యువతలోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మిగతా..2లో

# ఎర్రకోటలో భారీ దొంగతనం
## రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం!
## ఎర్రకోటలో బంగారు కలశాలు చోరీ

- ఎవరూ లేని సమయంలో దొంగతనం
- ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు.
- సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది.




ఢిల్లి : దిల్లీ ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు. పూజ కోసం తీసుకొచ్చిన కలశాలు కనిపించడం లేదని వ్యాపారవేత్త ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తీసుకువచ్చిన 760 గ్రాముల బంగారు కలశంతో పాటు, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని

## తనను 'ఫ్రెండ్' అంటూ ట్రంప్ పేర్కొనడంపై
# మోదీ స్పందన

- ట్రంప్ వ్యాఖ్యలకు ప్రధాని మోదీ రిప్లయ్
- మోదీ తనకు మంచి స్నేహితుడని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ స్నేహభావానికి మేం కట్టుబడి ఉన్నామన్న ప్రధాని మోదీ



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం స్పందించారు. ట్రంప్ స్నేహపూర్వక భావనలను తాను పూర్తిగా గౌరవిస్తానని, వాటికి కట్టుబడి ఉంటానని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల అధినేతల మధ్య ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. "అధ్యక్షుడు ట్రంప్ మా సంబంధాలపై చేసిన సానుకూల వ్యాఖ్యలను, ఆయన స్నేహభావనను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వాటికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. భారత్, అమెరికా మధ్య ఎంతో సానుకూలమైన, భవిష్యత్ ప్రణాళికలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తనకు ఎప్పటికీ స్నేహితుడేనని, ఇరు దేశాల మధ్య చాలా ప్రత్యేకమైన బంధం ఉందని అన్నారు. అయితే, అదే సమయంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "మోదీ గొప్ప ప్రధానమంత్రి. మేం ఎప్పుడూ స్నేహితులమే. కానీ, ప్రస్తుత తరుణంలో ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా మధ్య అప్పుడప్పుడు కొన్ని సమస్యలు వస్తుంటాయి" మిగతా..2లో

## ఐరాస సమావేశాలకు
# ప్రధాని మోదీ దూరం

- ఈ నెల చివరిలో అమెరికాలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలు
- ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా భారత ప్రధాని మోదీ హాజరు కావడం లేదని సమాచారం!



ఢిల్లి : అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్?పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ? కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్? జనరల్? అసెంబ్లీ 80వ సెషన్? సెప్టెంబర్? 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్? 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. మిగతా..2లో

## భారత్-చైనా దోస్తీపై
# పుతిన్ కీలక వ్యాఖ్యలు..



- 'డ్రాగన్-ఏనుగు డ్యాన్స్' ప్రపంచానికి మంచిదన్న జిన్‌పింగ్
- కూటమిలో రష్యా కూడా భాగస్వామి అన్న పుతిన్
- అమెరికా జాతీయ చిహ్నమైన రెండు తలల గద్దపై సెటైర్లు

ఢిల్లి : అంతర్జాతీయ రాజకీయ వేదికపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనదైన శైలిలో అమెరికాకు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. భారత్-చైనా మధ్య బలపడుతున్న స్నేహాన్ని ప్రస్తావిస్తూ, ఈ కూటమిలో రష్యా కూడా భాగస్వామి అని స్పష్టం చేశారు. మిగతా..2లో

## జీఎస్టీ 2.0పై బీజేపీ స్పెషల్ ప్రచారం
# అన్ని రాష్ట్రాలకు నిర్మల థ్యాంక్యూ లెటర్

- జీఎస్టీలో కీలక సంస్కరణలపై ప్రచారం
- సెప్టెంబరు 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి రానుండగా,
- 'జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం




ఢిల్లి : వస్తు సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కీలక మార్పులు చేసిన కేంద్రప్రభుత్వం, ఇప్పుడు కొత్త సంస్కరణల గురించి వ్యాపారులు సహా ప్రజలకు తెలియజేయడానికి దేశవ్యాప్తంగా ప్రచారం కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. సెప్టెంబరు 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి రానుండగా, దేశంలోని ప్రతి జిల్లాలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని తెలిపారు. "జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. జీఎస్టీ సంస్కరణల గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలని మేం రాష్ట్రాలు, జిల్లాల్లోని మా యూనిట్లను కోరాం" అని పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని

## కమీషన్ల దురాశతోనే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ చేపట్టారు




- పదేళ్లలో కల్వకుంట్ల కుటుంబం భారీ అవినీతికి పాల్పడిందన్న పొంగులేటి
- కమీషన్లు రావనే డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టలేదని ఆరోపణ
- రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని మండిపాటు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే భారీగా కమీషన్లు వస్తాయన్న దురాలోచనతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ప్రాజెక్టును చేపట్టారని, అదే పేదలకు ఇళ్లు కట్టిస్తే కమీషన్లు రావన్న

## హుస్సేన్‌సాగర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి
# 'గణపతి బప్పా మోరియా'

- హుస్సేన్‌సాగర్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి
- నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన
- అన్ని విభాగాల సిబ్బందిని అభినందించిన సీఎం
- క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనాల పరిశీలన




హైదరాబాద్ : హుస్సేన్‌సాగర్ వద్ద భక్తుల కోలాహలం మధ్య గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా జరుగుతుంటే అకస్మాత్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షెడ్యూల్ లేకుండా ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యమంత్రిని చూడగానే అక్కడున్న భక్తులు ఆశ్చర్యపోతూ అభివాదం చేశారు.

## హైదరాబాద్‌లో
# గణేశ్ నిమజ్జనాలు




- దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది.
- శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి గణనాథుడు భక్తుల నీరాజనాలందుకున్నాడు.

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో గణేశ్? నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది.

మొదటి పేజి తరువాయి

# హైదరాబాద్‌లో గణేశ నిమజ్జనాలు

పది రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న లంబోదరుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి గణనాథుడు భక్తుల నీరాజనాలందుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి చివరిసారిగా కలశపూజ నిర్వహించారు. వేకువజామున 69 అడుగుల ఎత్తు, 50 టన్నులున్న గణనాథుడిని ప్రత్యేక వాహనంపై చేర్చారు. పూజల అనంతరం సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర గంగమ్మ దిశగా సాగింది. భక్తులు గణనాథుడిపైకి పూలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. భారీ వినాయకుడిని చూసేందుకు జనం తాండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా నీరాజనాలు పలికారు. శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్కనుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి చేరుకున్నాడు. ఖైరతాబాద్ గణేశ్ హుస్సేన్‌సాగర్ తీరానికి చేరగానే కోలహలం అంబరాన్నంటింది. వినాయక నామ స్మరణతో సాగర తీరం మారు మోగింది. గణేశ్ మహారాజ్‌కి జై అంటూ భక్తులు హోరెత్తించారు. హుస్సేన్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన నాలుగో క్రేన్ వద్ద క్రేన్ వద్ద నిమజ్జనానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు. టస్కర్‌పై ఏర్పాటు చేసిన వెల్డింగ్‌ను తొలగించారు. భారీ క్రేన్ సాయంతో మహగణపతిని గంగమ్మ ఒడికి చేర్చారు. వెళ్లిరా గణపయ్యా.. మళ్లీ రా గణపయ్యా అంటూ భక్తుల జయజయ ధ్వానాలు చేశారు. ట్యాంక్?బండ్? పరిసర ప్రాంతాల్లో గణేశ్? నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. ప్రత్యక్ష ప్రసారం మీకోసం.

# కమీషన్ల దురాశతోనే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ చేపట్టారు

కారణంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కల్వకుంట్ల కుటుంబం వారి పదేళ్ల పాలనలో భారీ అవినీతికి పాల్పడిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ఆ అప్పులకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెలా వడ్డీలు కడుతూనే, మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళుతోందని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందని పొంగులేటి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 7 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, పాత కార్డులలో 17 లక్షల మంది పేర్లను చేర్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సర్కారు ఏటా రెండు వేల ఇళ్లు కట్టినా పదేళ్లలో అర్హులందరికీ ఇళ్లు అందేవని, కానీ వారికి ఆ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో మూడు విడతలుగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్-చైనా దోస్తీపై పుతిన్ కీలక వ్యాఖ్యలు..

జంతువుల ప్రతీకలతో ఆయన చేసిన వ్యంగ్యాస్త్రాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. 2025 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించిన పుతిన్, భారత్-చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "చైనాను డ్రాగన్‌తో, భారత్‌ను ఏనుగుతో పోలుస్తుంటారు. ఈ రెండూ కలిసి చేసే 'డ్రాగన్-ఏనుగు డ్యాన్స్' ప్రపంచానికి మంచిదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. అయితే, మీడియా ఈ డ్యాన్స్‌కు రష్యా ప్రతీక అయిన 'ఎలుగుబంటి'ని కూడా జోడించింది" అని పుతిన్ పేర్కొన్నారు. రష్యాకు ప్రతీకగా ఎలుగుబంటి ఉన్నప్పటికీ, ఇది తూర్పు ప్రాంతం కాబట్టి ఇక్కడి అమూర్ పులి (సైబీరియన్ టైగర్) అయితే మరింత బాగుండేదని ఆయన చమత్కరించారు. అనంతరం ఆయన అమెరికాను ఉద్దేశిస్తూ పరోక్షంగా చురకలు అంటించారు. అమెరికా జాతీయ చిహ్నమైన రెండు తలల గద్ద గురించి ప్రస్తావిస్తూ, "అది ఎప్పుడూ తూర్పు, పడమర వైపు చూస్తుంటుంది. కానీ, ప్రపంచంలో 'దక్షిణం' కూడా ఒకటి ఉందని దానికి గుర్తు చేయాలి" అని అన్నారు. భారత్, చైనా వంటి వర్ధమాన దేశాలను 'గ్లోబల్ సౌత్'గా వ్యవహరిస్తారు. ఈ దేశాల ప్రాధాన్యతను తక్కువగా అంచనా వేయవద్దని పుతిన్ ఈ వ్యాఖ్యల ద్వారా అమెరికాకు గట్టి సంకేతాలు పంపినట్లు అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా 50 శాతం వరకు సుంకాలు విధించిన నేపథ్యంలో, భారత్-చైనా మధ్య స్నేహ సంబంధాలు బలపడ్డాయి. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, పుతిన్‌లు ఎంతో ఉల్లాసంగా మాట్లాడుకోవడం ఈ మార్పులకు నిదర్శనంగా నిలిచింది. ఈ క్రమంలో పుతిన్ చేసిన తాజా వ్యాఖ్యలు మారుతున్న ప్రపంచ రాజకీయ సమీకరణాలకు అద్దం పడుతున్నాయి.

# రేపు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.  ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

# స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు: నిమ్మల రామానాయుడు

ఈరోజు పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వస్తోందన్నారు. కేవలం వినోదం పంచడమే కాకుండా, సమాజంలో బాధ్యతను గుర్తుచేసే ఎన్నో మంచి లఘు చిత్రాలు వస్తున్నాయని ప్రశంసించారు. షార్ట్ ఫిల్మ్‌లు కొత్త దర్శకులు, నటీనటులకు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించడానికి ఒక మంచి వేదికగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పాలకొల్లు అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. దిగ్గజ దర్శకులు దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ మొదలుకొని ప్రముఖ నటులు అల్లు రామలింగయ్య, గీత రచయిత అనంత శ్రీరామ్, దర్శకుడు రేలంగి నరసింహారావు వంటి ఎందరో గొప్ప కళాకారులు ఈ గడ్డ నుంచే వచ్చారని ఆయన పేర్కొన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు.

# తనను 'ఫ్రెండ్' అంటూ ట్రంప్ పేర్కొనడంపై మోదీ స్పందన



అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు బాగానే సాగుతున్నాయని కూడా ఆయన తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఇటీవల ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ద్వితీయ శ్రేణి టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ కొత్త జాబితా ప్రకారం, బ్రెజిల్ తర్వాత భారత ఎగుమతులపైనే అమెరికా అత్యధికంగా 50 శాతానికి పైగా సుంకాలు విధించింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. ఈ పరిణామాల మధ్యే చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో ఆయన ఎంతో స్నేహపూర్వకంగా కనిపించారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్న చిత్రాలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలతో మోదీ తన ఐక్యతను ప్రదర్శించారని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం, "అమెరికా... భారత్‌ను చైనాకు కోల్పోయింది" అని ట్రంప్ విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆ తర్వాత తన వ్యాఖ్యలను ఆయనే సరిదిద్దుకున్నారు. "భారత్ రష్యా నుంచి అంత పెద్ద మొత్తంలో చమురు కొనడం నన్ను నిరాశపరిచింది. ఈ విషయాన్ని వాళ్లకు తెలియజేశాను. అందుకే భారీగా 50 శాతం టారిఫ్ విధించాం. ప్రధాని మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి" అని మీడియాకు వివరణ ఇచ్చారు.

# జీఎస్టీ 2.0పై బీజేపీ స్పెషల్ ప్రచారం- అన్ని రాష్ట్రాలకు నిర్మల థ్యాంక్యూ లెటర్

మొదటి పేజి తరువాయి

శనివారం తెలిపారు. ప్రతి జిల్లాలో జీఎస్టీ సంస్కరణల గురించి ప్రజలకు తెలియజేయడానికి 'చౌపల్స్' నిర్వహించాలని ప్లాన్ చేశామని చెప్పారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

### దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు

జీఎస్టీ సంస్కరణలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వివిధ కార్యక్రమాలను బీజేపీ నిర్వహించనుందని బలూని చెప్పారు. సీనియర్ కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శుల విలేకరుల సమావేశాలు ప్రతి రాష్ట్రంలో కూడా జరుగుతాయని తెలిపారు. ఈ విషయంలో పార్టీ త్వరలో మరిన్ని వివరాలను పంచుకుంటుందని వెల్లడించారు. ప్రణాళికలను ప్రకటిస్తుందని చెప్పారు.

### నిర్మలా సీతారామన్ లేఖ

మరోవైపు, జీఎస్‌టీ సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లేఖ రాశారు.



పన్ను రేట్లను సవరించడంలో రాష్ట్రాలు భిన్న అభిప్రాయాలు తెలియజేశాయిని, అయినప్పటికీ ఏకాభిప్రాయానికి రావడం గొప్పవిషయమని అన్నారు. సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. జీఎస్టీలో సంస్కరణలను అమలు చేయడంలో వారి మద్దతు, చురుకైన పాత్రకు కృతజ్ఞతలు తెలిపారు. "నిన్న, నేను ప్రతి ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక లేఖ రాశాను. మీరు తీవ్రమైన చర్చలు, వాదనలు జరపవచ్చు, కానీ చివరికి, కౌన్సిల్ సందర్భానికి తగ్గట్టుగా స్పందించి భారతదేశ ప్రజలందరికీ ఉపశమనం కలిగించారు. అందుకే లేఖ రాశాను" అని నిర్మల తెలిపారు. కేంద్రం చేసిన ప్రతిపాదనను చర్చించడానికి సెప్టెంబర్ 3 నుంచి రెండు రోజుల పాటు ప్యానెల్ సమావేశం కావాల్సి ఉంది. కానీ రోజంతా జరిగిన మారథాన్ సమావేశం తర్వాత మొదటి రోజే దానిని ఆమోదించింది. "కాబట్టి సభాముఖంగా చెప్పినట్లుగా, ఇది సామాన్యులకు నిస్సందేహంగా ప్రయోజనం చేకూర్చే ప్రతిపాదన. దీనికి వ్యతిరేకంగా నిలబడటంలో అర్థం లేదు. చివరికి అందరూ మంచి కారణం కోసం కలిసి వచ్చారు. నేను నిజంగా చాలా కృతజ్ఞురాలిని" అని నిర్మల అన్నారు. రాష్ట్రాలు ఎల్లప్పుడూ రేటు తగ్గింపుకు అనుకూలంగా ఉన్నాయని, పన్ను కోతల తర్వాత వారి ఆదాయ ప్రభావాలకు సంబంధించినది మాత్రమే వారి ఆందోళన అని తెలిపారు. "భారత ప్రజల దృష్ట్యా, దయచేసి, నేను వారికి విజ్ఞప్తి చేశాను. ఇది రాష్ట్రాలు మాత్రమే కాదు. తగ్గింపు వల్ల ప్రభావితమయ్యేది కేంద్రం కూడా. కానీ రేట్లు తగ్గిన తర్వాత, ప్రజలు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తారు. అది (ఆదాయ ప్రభావం) చూసుకుంటారు కాబట్టి మేం దానిని భర్తీ చేస్తాము. ఆ విధంగా ఏకాభిప్రాయం కుదిరింది" అని ఆమె అన్నారు.

# ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

మొదటి పేజి తరువాయి



ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. కాగా ఈ సమావేశాల్లో బ్రెజిల్? దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ఉన్నత స్థాయి జనరల్ చర్చకు, వక్తల సవరించిన తాత్కాలిక జాబితాను శుక్రవారం విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఒక 'మంత్రి' ప్రాతినిధ్యం వహిస్తారని ఉంది. దీంతో ప్రధాని మోదీ యూఎన్? సమావేశాలకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది జులైలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ప్రకారం, మోదీ సెప్టెంబర్? 26న జనరల్? డిబేట్?లో ప్రసంగించాల్సి ఉంది. అయితే సెప్టెంబర్? 27న మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్? ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్? కానందున యూఎన్? సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. కాగా ఈ సమావేశాల్లో చైనా, ఇజ్రాయెల్?,పాకిస్థాన్?, బంగ్లాదేశ్? దేశాధినేతలు సెప్టెంబర్? 26న ప్రసంగించనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా సెప్టెంబర్?లో ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభమౌతాయి. ఈ ఏడాది సెప్టెంబర్? 22న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనే సమావేశంతో ఈ సెషన్? ప్రారంభమౌతుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్వైపాక్షిక సమావేశం కోసం మోదీ అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్?లోని శ్వేతసౌధంలో డొనాల్డ్? ట్రంప్?తో మోదీ భేటీ అయ్యారు.

### ఎస్?సీఓ సదస్సులో ముగ్గురు దేశాధినేతలు

రష్యా నుంచి భారత్? అధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ట్రంప్? భారత్?పై 50శాతం సుంకాలు విధించారు. దీంతో కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా షాంఘై శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్?తో మోదీ భేటీ అయ్యారు. ఎస్?సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్?పింగ్?, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్? పుతిన్?, ప్రధాని మోదీ పాల్గొన్నారు. దీనిపై ట్రంప్? స్పందించారు. తమ దేశంపై భారత్? అధిక సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా రష్యా అధ్యక్షుడు అమెరికా విధిస్తున్న సుంకాల గురించి తాజాగా ప్రస్తావించారు. భారత్?, చైనా వంటి దేశాలపై సుంకాల పేరుతో చర్యలు తీసుకోవడం కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని వివర్శించారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి, ట్రంప్? సర్కార్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. చైనాలో జరిగిన సైనిక కవాతులో పాల్గొన్న పుతిన్? అనంతరం మీడియాతో మాట్లాడారు.

# హుస్సేన్‌సాగర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి 'గణపతి బప్పా మోరియా'

మొదటి పేజి తరువాయి

గణేశ్? నిమజ్జనాలను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక పైనుంచి ప్రజలకు అభివాదం చేసిన సీఎం భక్తులతో కలిసి 'గణపతి బప్పా మోరియా' అని నినాదాలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనం ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం ఏర్పాట్ల గురించి సీఎంకు హైదరాబాద్? కలెక్టర్ హరిచందన దాసరి వివరించారు. విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని ఆయన అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. భక్తులు, సందర్శకులు ఇళ్లకు క్షేమంగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### హుస్సేన్‌సాగర్ వద్ద గణేశ్? నిమజ్జనాలను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి

సాదాసీదాగా ప్రత్యక్షమైన రేవంత్? రెడ్డి : ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ట్యాంక్?బండ్? పరిసర ప్రాంతానికి సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్? రెడ్డి రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఫోటోలు దిగడానికి పోటీ పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా సాధారణంగా వచ్చి గణేశ్? నిమజ్జనాల తీరును ఎప్పుడూ పరిశీలించలేదని పలువురు చెబుతున్నారు. అనంతరం ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్?లోని తన నివాసానికి వెళ్లారు. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. ట్యాంక్‌బండ్ మీదకు గణపతి విగ్రహాలు వేలాదిగా తరలివస్తున్నాయి. భక్తులతో హుస్సేన్‌సాగర్ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. జనసంద్రంగా ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలు మారాయి. ప్రధాన, చిన్నచిన్న చెరువుల్లోనూ గణేశ్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. మినీట్యాంక్ బండ్?గా పిలుచుకునే సరూర్‌నగర్ చెరువులోనూ వేలాది విగ్రహాల నిమజ్జనం అవుతున్నాయి. చెరువులతో పాటు బేబీపాండ్స్‌ను జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఎంజే మార్కెట్? మీదుగా గణనాథులు : హైదరాబాద్‌లో ఎంజే మార్కెట్ మీదుగా ట్యాంక్‌బండ్ వరకు గణేశ్ శోభాయాత్రలు కొనసాగుతున్నాయి. దీంతో గణేశ్ విగ్రహాల వాహనాలు, భక్తులతో రోడ్లు కిటకిటలాడుతున్నాయి. పలు ప్రాంతాల నుంచి వస్తున్న గణనాథులను ఎంజే మార్కెట్ మీదుగా పోలీసులు తరలిస్తున్నారు. బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర పాతబస్తీలో ఎంజే మార్కెట్ వద్దకు చేరుకుంది. హైదరాబాద్‌లో గణపతుల నిమజ్జనం ప్రశాంతంగా



జరుగుతోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, సాయంత్రం వరకు బాలాపూర్ గణేశుడి నిమజ్జనం పూర్తవుతుందని వెల్లడించారు. రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 1.66 లక్షల గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారని, ఇప్పటి వరకు 80 వేల గణపతి విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యిందని ప్రకటించారు. ఇంకా 36 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తి కావాల్సి ఉందన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేక బలగాలు విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

# 13న మరో అల్పపీడనం!

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పెరిగింది. కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రాబోయే బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని చెప్పింది. మరోవైపు మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా రాజస్థాన్, గుజరాత్ వైపు కదులుతూ ఆదివారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈదురుగాలులతో కూడిన వర్షం : అనకాపల్లిలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. కొండకోపాక జాతీయ రహదారి వద్ద ఈదురు గాలులకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో వచ్చి చెట్టు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కోనసీమలోని పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు. సంతబొమ్మాళిలో 91.7 మిల్లీమీటర్ల వర్షం



: కోస్తా జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో మినహా ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 91.7, పలాసలో 79.7, టెక్కలిలో 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విశాఖలో భారీ వర్షం - రోడ్లన్నీ జలమయం : మరోవైపు బుధవారం విశాఖలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గాజువాకలోని బస్టాప్ చుట్టూ వరద చేరడంతో విద్యార్థులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద ప్రవహించడంతో రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మరి కొద్దిరోజుల పాటు వరద : గోదావరిలో మరో కొద్దిరోజులపాటు తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగనున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు అల్పపీడనం ప్రభావంతో వరద కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద తగ్గుముఖం పట్టినా భద్రాచలం వద్ద తిరిగి పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఎర్రకోటలో భారీ దొంగతనం- రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం!

మొదటి పేజి తరువాయి

అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాను పరిశీలించారు. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజా సామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసుల తెలిపిన ప్రకారం, వ్యాపారవేత్త సుధీర్ జైన్ రోజూ పూజ కోసం కలశం తీసుకువచ్చేవారు. గత మంగళవారం కూడా ఆయన కలశాన్ని తెచ్చారు. ఆ వేడుకలో లోక్‌సభా స్పీకర్ ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. అయితే ఆగస్టు 15కు ముందు కూడా ఇక్కడ భద్రతా ఉల్లంఘన జరిగింది. అంతకుముందు ఆగస్టు 2న, అక్కడి భద్రతా సిబ్బంది డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. ఆ ఘటన తరువాత ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. ఎర్రకోటలో స్వాంత్రత్య వేడుకలకు ముందు తీవ్ర భద్రతా వైఫల్యం బయటపడింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఎర్రకోటలో స్పెషల్ డ్రిల్ నిర్వహించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.



అందులోభాగంగా కొందరు భద్రతాధికారులు సాధారణ వ్యక్తుల్లా డమ్మీ బాంబుతో ఎర్రకోటలోకి ప్రవేశించారు. అయితే, అక్కడ విధుల్లో ఉన్న అధికారులు ఆ డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. దీంతో వారిని సస్పెండ్ చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేశారు. సీనియర్ అధికారులు, స్వాట్ బృందాలతో రెండంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఘటనతో ఢిల్లీ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను ముమ్మరం చేసి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# సంపాదకీయం

## తొలి ప్రభాతంలో ఆధునిక నేపాల్

మధ్య తరగతి, ఆంగ్ల భాషా ప్రావీణ్య, వృత్తి నిపుణుల కుటుంబాల నేపథ్యమున్న భారతీయులు తమ మాతృభూమేతర దేశాల గురించి తెలుసుకోదలిచినప్పుడు సర్వసాధారణంగా వారి ఆసక్తి పాశ్చాత్య దేశాల పైనే ఉంటుంది. సహజంగానే అమెరికా, ఇంగ్లాండ్‌లను వారు ఎక్కువగా ఇష్టపడతారు. అలాగే ఫ్రాన్స్, ఇటలీ కూడా భారతీయుల శ్రద్ధకు నోచుకుంటాయి. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే నేను ఆ పాశ్చాత్య దేశాల గురించి చాలా తెలుసుకున్నాను. అదృష్టవశాత్తు నేను పెరిగిన పరిసరాలు నాకు సమీపంలో ఉన్న ఇతర దేశాలపై శ్రద్ధాసక్తులను జనింపచేశాయి. నేను తొలుత ప్రస్తావించిన నేపథ్యం నుంచి వచ్చిన భారతీయులు సాధారణంగా ఈ సమీప దేశాల పట్ల ఉదాసీనవైఖరి చూపడం కద్దు. ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు నా స్వస్థలం డెహ్రాడూన్ కూడా 18వ శతాబ్ది తుదినాళ్లలో నేపాల్ గూరా? రాజ్యం అధీనంలోకి వెళ్లాయి. గూరా?ల నుంచి ఉత్తరాఖండ్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ వారి అనేక సైనిక పటాలాలకు డెహ్రాడూన్ ప్రధాన స్థావరంగా ఉండేది. ఆ సైనికులలో అత్యధికులు నేపాలీలు. ఈ కారణంగా డెహ్రాడూడ్‌లో ఉన్న సైనిక పటాలాల పేర్లలో 'గూరా?' అనే పదం తప్పనిసరిగా ఉండేది. నా బాల్యంపై నేపాలీ ప్రభావం విస్తృతమైనది, విస్మరించలేనిది. నేను చదివిన పాఠశాల, 1950ల్లో తమ స్వదేశం నేపాల్ నుంచి పరారై వచ్చిన కులీన రాణాలు స్థాపించింది. మా ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లే మార్గం పొడుగునా నేపాలీ భాషీయుల ఆవాసాలు ఉండేవి. క్రీడలలో నా తొలి ఆరాధ్యుడు నేపాలీ సంతతికి చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ ఆటగాడు రామ్‌బహదూర్ చెత్రి. ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ ముగిసిన అనంతరం కలకత్తా నుంచి డెహ్రాడూన్‌కు వచ్చి మా బాబాయితో కలిసి ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్‌ను ఆయనే నిర్వహిస్తుండేవారు. ఈ అనుబంధాల కారణంగా యవ్వనంలోను ఆ తరువాత నేను చాలాసార్లు నేపాల్‌ను సందర్శించాను. నా నేపాలీ స్నేహితులలో ఒకరు ఖాట్మండులో ఒక పత్రికా సంపాదకుడుగా ఉన్నాడు. ఈ అనుబంధాల కారణంగానే, నేపాల్ చరిత్రపై ఇటీవల ప్రచురితమైన '%చీవజుఖశ్రీ అల్ ష్ట్రవ ాశీఅస్త్ర 1950%' చాలా ఆసక్తితో చదివాను. ప్రత్యోష్ అన్టా, లోక్‌రంజన్ పరజూలి, మార్క్ లైప్టీ ఈ విశిష్ట గ్రంథ సంపాదకులు. రాణాల పాలన నుంచి నేపాల్ విముక్తమైన అనంతర కాలంలో ఆ హిమాలయ రాజ్యంలో సంభవించిన మార్పులను ఈ పుస్తకంలోని వ్యాసాలు వివరించాయి. 19వ శతాబ్దంలో నేపాల్ రాజకీయాలను శాసించిన రాణాలు స్వతంత్ర ఆలోచనా ధోరణులను, సృజనాత్మక స్వేచ్ఛను పూర్తిగా నియంత్రించారు. రాణాల పాలనా శృంఖలాల నుంచి బయటపడిన తరువాత నేపాల్‌లో చోటుచేసుకున్న సాంస్కృతిక వికాసాన్ని, సామాజిక మార్పులను ఈ పుస్తకం విపులీకరించింది. ఖాట్మండులోని చరిత్రాత్మక టీ దుకాణం 'తిలౌరి మైలాకో పసల్' గురించి ప్రవాస్ గౌతమ్ రాసిన కథనం ఈ పుస్తకంలోని మొదటి వ్యాసం. తేనేటి సేవనం సంప్రదాయ నేపాలీ సంస్కృతిలో భాగం కాదు. ప్రపంచ యుద్ధాలలో సుదూర దేశాలకు వెళ్లిన గూరా? సైనికులు తమకు అలవాటయిన తేనీటి సేవనాన్ని మాతృభూమికి పరిచయం చేశారు. ప్రస్తావిత టీ షాప్‌కు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలతో పాటు ఫుట్‌బాల్ క్రీడాకారులు, వారి అభిమానులు నిత్యం వస్తుండేవారు. రాజకీయ పరిణామాల గురించి చర్చించేందుకు, తమ ఉద్యమ కార్యకలాపాలను నిర్ణయించుకునేందుకు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలు 'తిలౌరి మైలాకో పసల్'కు వచ్చేవారు. ఇక ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మ్యాచ్‌కు ముందు, మ్యాచ్ అయిపోయిన తరువాత విధిగా అక్కడకు వస్తుండేవారు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లతో పాటు సినిమాల గురించి వారు మాట్లాడుకునేవారని గౌతమ్ రాశారు (ఖాట్మండులో సినిమా థియేటర్లు 1950ల తొలినాళ్లలో ప్రారంభమయ్యాయి). ఖాట్మండు లోయలోని ఇతర ప్రదేశాలలో టీషాప్‌ల వలే కాకుండా 'తిలౌరి మైలాకో పసల్' కస్టమర్లలో అన్ని కులాలవారు ఉండేవారు. దుకాణ యజమానులు అయిన సోదరులు ఉదార భావాలు ఉన్న ప్రగతిశీలురు. అది వారికి వ్యాపార లబ్ధిని సమకూర్చింది. అయినప్పటికీ సంప్రదాయ సామాజిక వివక్షలు కొనసాగుతూనే ఉండేవి. అగ్ర కులాల విద్యావంతులు ఆ విశాల టీ షాప్ లోపల రుచికరమైన తేనేటిని సేవిస్తుండగా కింది కులాల శ్రామికులు సాధారణంగా దుకాణం వెలుపలే టీ తాగి వెళ్లిపోతుండేవారు. 1950ల్లో ఆర్థికాభివృద్ధే ప్రధాన లక్ష్యమయిన తరుణంలో నేపాలీల ఆలోచనలను 'బికాస్' లేదా అభివృద్ధి భావన అమితంగా ప్రభావితం చేసిందని బన్దన గ్యావలీ తన వ్యాసంలో పేర్కొన్నారు. పొరుగున ఉన్న భారత్, వలసపాలన నుంచి విముక్తి పొందుతున్న అనేక ఆసియా, ఆఫ్రికన్ దేశాల వలే నేపాల్ కూడా మరిన్ని రహదారులు, మరిన్ని ఫ్యాక్టరీలు, విద్యుదుత్పాదన కేంద్రాలకు, మహానగరాల నిర్మాణానికి ఆరాటపడింది. వాటిని సమకూర్చుకోవడమే 'అభివృద్ధి' అని విశ్వసించింది. పెట్టుబడిదారీ అనుకూల, సామ్యవాద అనుకూల వర్గాలు రెండిటికీ ఇటువంటి దార్శనికతే కలిగి ఉండేవి. కాకపోతే పెట్టుబడిదారీ విధాన అనుకూలురు మార్కెట్ ఆధారంగానే అటువంటి అభివృద్ధి సిద్ధిస్తుందని విశ్వసించేవారు. సామ్యవాద సానుకూలురు కార్మికవర్గ రాజకీయ పక్షం నాయకత్వంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమని వాదిస్తుండేవారు (బన్దన ప్రస్తావించని ఒక విశేషం ఉన్నది. 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను అటు నేపాల్‌లోను, ఇటు భారత్‌లోను చాలా మంది తల్లిదండ్రులు తమ మగబిడ్డలకు బికాస్ లేదా దాని సంస్కృత రూపమైన వికాస్ అని నామకరణం చేసేవారు). రాణాల పాలన ముగిసిన అనంతరం నేపాలీల మేధో వికాసం,

## చైనా కండబల ప్రదర్శన

రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? రేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు.



నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%-%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం%-%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామాలన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

## పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా?

అద్దెగర్భం లేదా సరొగసి అనేది వైద్యరంగంలో ఒక విప్లవం. అనారోగ్య సమస్యలు, ఇతర కారణాల వల్ల సంతానం కలగని దంపతులకు ఇదొక వరం. కానీ, కొందరి ధనాశ మూలంగా సరొగసి విధానం ఒక వ్యాపారంగా మారిపోవడం బాధాకరం. కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం ఈ పరిస్థితికి అద్దం పడుతున్నది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో పనిచేసే మహిళలు అద్దెగర్భాలతో పిల్లల్ని కనడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. వారి అవసరాన్ని, పిల్లలు లేని దంపతుల నిస్సహాయతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న కొన్ని కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు డబ్బులను ఎరగా చూపి నిరుపేద మహిళలను బిడ్డలను కనే యంత్రాలుగా మారుస్తున్నాయి. మన దేశంలోని మహిళల అమాయకత్వం, పేదరికం, చట్టాల్లోని లొసుగుల మూలంగా దేశ, విదేశీ జంటలు మన దేశాన్ని సరొగసి కోసం ఎంచుకుంటున్నాయి. దీన్ని నియంత్రించడానికి 2015లో సరొగసి రెగ్యులేషన్ బిల్లును తీసుకురాగా, అనేక సవరణలు, మార్పుల తర్వాత 2021లో ఇది ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం వివాహితులైన దంపతులు మాత్రమే సరొగసి ద్వారా సంతానాన్ని పొందడానికి అర్హులు. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ ఆ దంపతులకు బంధువై ఉండాలి. శుక్రకణం, అండం ఎవరిదో వారే చట్టబద్ధమై తల్లిదండ్రులు అవుతారు. వైద్య ఖర్చులు, పోషణ సౌకర్యాలు తప్ప మరే విధమైన ఆర్థిక లావాదేవీలు ఈ ఒప్పందంలో ఉండకూడదు. సరొగసి ద్వారా బిడ్డను కన్న మహిళకు ఆ సంతానం మీద ఎలాంటి హక్కులు ఉండవు. ఒకవేళ సరొగసి తల్లి అండ ప్రదాత అయి ఉంటే, కోర్టు ద్వారా ఆమె విజిటింగ్ హక్కును పొందవచ్చు. జన్మించిన బిడ్డకు అంగవైకల్యం లేక మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్టయితే వారి బాధ్యత తల్లిదండ్రులదే అవుతుంది తప్ప, గర్భాన్ని ఇచ్చిన తల్లిది కాదు. గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహిళ వయసు 23-35 ఏండ్ల మధ్య ఉండాలి. వివాహిత అయి ఉండాలి. అంతకుముందు కనీసం ఒక బిడ్డకు తల్లి అయి ఉండాలి. ఆమె తన జీవిత కాలంలో ఒకసారి మాత్రమే గర్భాన్ని అద్దెకు ఇవ్వాలి. సరొగసి నియంత్రణ చట్టం-2021 ప్రకారం అద్దె గర్భాన్ని ఆశించే దంపతులు పురుషులకు 25-55 ఏండ్లు, స్త్రీలకు 25-50 ఏండ్లలోపు ఉండాలి. అవివాహితులు, ట్రాన్స్‌జెండర్స్ అనర్హులు. 2025 చట్ట సవరణ ద్వారా వితంతువులు అర్హులవుతారు. వారికి అంతకుముందు సహజమైన, దత్తత లేక సరొగసి బిడ్డలు ఉండకూడదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు రూ.10 లక్షల జరిమానా, పదేండ్ల శిక్ష పడుతుంది. భారతదేశంలో అత్యధిక జనాభా ఉండటమే కాదు, నిరక్షరాస్యత,



పేదరికం, వెనుకబాటుతనం, మత విశ్వాసాలు, కుల కట్టుబాట్లు కూడా ఇక్కడ ఎక్కువే. పై కారణాల వల్ల చిన్న వయసులోనే మన దేశంలో వివాహాలు జరుగుతాయి. వివాహ వయస్సు స్త్రీలకు 18 ఏండ్లు, పురుషులకు 21 ఏండ్లు అని చట్టం చెప్తున్నప్పటికీ, 40 శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని గణాంకాల ద్వారా తెలుస్తున్నది. అందుకే చిన్న వయసులోనే పిల్లల్ని కనడం సర్వసాధారణం. సంతానోత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నప్పటికీ మన దేశంలో సంతానలేమి సమస్యలతో ఉన్న వారి సంఖ్య 10-15 శాతం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా 15-20 శాతంగా ఉంది. 2.75 కోట్ల మంది సంతానలేమితో బాధపడుతున్నట్టు ఓ అంచనా. తెలంగాణలో ఈ సంఖ్య 25.7 శాతంగా ఉన్నది. మానవ సహజ స్వభావాన్ని, బలహీనతలను, కోరికలను లాభాలుగా మార్చుకునే పెట్టుబడిదారీ సంస్కృతిలో సరొగసి ఒక వ్యాపారంగా మారింది. మన దేశంలో ఢిల్లీ తర్వాత అత్యధిక ఫెర్టిలిటీ కేంద్రాలున్న నగరం హైదరాబాదే. ఐవీఎఫ్, ఐయూఐ తదితర ప్రయత్నాల తర్వాత దంపతులను సరొగసి వైపు మళ్లించి రూ.20-30 లక్షల వరకు వసూళ్లు చేస్తూ ఈ వ్యాపారాన్ని లాభసాటిగా నడిపిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాలెన్నో ఉన్నాయి. అయితే, బాధితుల ఫిర్యాదుల మేరకు విచారణ జరపడం, నిందితులను అరెస్టు చేయడం తప్ప, పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. ఆయా కేంద్రాల చట్టబద్ధత గురించి, ఫెర్టిలిటీ పేరుతో జరుగుతున్న చైల్డ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై నియంత్రణ లేకపోవడంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. ఈ మధ్య వెలుగులోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ వ్యవహారంతో దీనిపై మళ్లీ అందరి దృష్టి మళ్లింది. గతంలో కూడా కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోనూ ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. ఈ అద్దెగర్భాల వ్యాపారాన్ని అరికట్టకపోతే అనేక సామాజిక, నైతిక, కుటుంబ సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటికైనా అప్రమత్తమై ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.

## ఒక్క యూరియా బస్తా కోసం!

రాగాలు తీసిన రైతన్న నేడు గాయాలపాలాయెనే/ రాజోలే బతికిన రైతన్న నేడు దారి లేనోడాయెనే/ నాడు పచ్చాని పంటల్లో నెలవంక తీరు నిలిసిన రైతన్న/ వాడిపోయి నేడు రాలిపోతున్నాడు ఎవ్వరి పాపమన్నా/ దేశానికి తిండి పెట్టేటి రైతు చేతులెత్తి వేడుకుంటుండు నేడు/ ఒక్క యూరియా బత్త కోసం పడిగాపులు గాస్తున్నడు/ తన పంటను బతికించగా అయ్యో తండ్లాట బడుతున్నడు%ఔ%' %-% రచయిత, గాయకుడు మానుకోట ప్రసాద్ రచించి, పాడిన ఈ గాథ తెలంగాణ రైతుల వ్యథను కళ్లకు కడుతున్నది. యూట్యూబ్‌లో విడుదలైన రెండు రోజులకే సుమారు లక్ష మంది వీక్షించిన ఈ పాట ఇప్పుడు రైతులందరి నోట నానుతుండటం రాష్ట్రంలో అన్నదాతలు పడుతున్న గోసకు అద్దం పడుతున్నది. రైతన్నకు పంటంటే ప్రాణం. ఆరుగాలం శ్రమించి సాకిన పంటను అన్నదాత కన్నబిడ్డోలే చూసుకుంటడు. కన్నబిడ్డలను పస్తులుంచైనా సరే, తన కుటుంబం కడుపు నింపే భూతల్లి కడుపు నింపుతడు తొలుత. అందుకే ఎరువులు లేక ఎర్రబారి కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పంటకు ఊపిరిపోసేందుకు తన ఊపిరిని సైతం పణంగా పెడుతున్నడు. లైన్లలో నిలబడ్డోళ్లు రైతులే కాదని దబాయిస్తున్న కాంగ్రెస్ పాలకుల నిందలను మోస్తున్నడు. పోలీసుల దెబ్బలను కాస్తున్నడు. రక్తపు బొట్టు చిందించైనా పంటకు బువ్వ పెట్టాలని తెగిస్తున్నడు. నెల రోజులుగా రాత్రనక, పగలనక, ఎండనక, వాననక లైన్లలో నిలబడ్డ రైతులో నేడు సహనం చచ్చి, సాహసం పుట్టింది. ఓపిక నశించి, తెగువ పురుడుపోసుకుంది. అందుకే ఇప్పుడు తెగబడుతున్నడు. నమ్మించి నట్టేట ముంచిన సర్కారును నిలదీస్తున్నడు. క్యూ లైన్లలో నిలబడలేక, రోడ్లపైకి వచ్చి లొల్లి చేస్తున్నరని బరితెగించి మాట్లాడుతున్న ఏలికలపై పోరాటానికి బరిగీస్తున్నడు. రక్తం చిందినా, నెత్తురు పారినా వెరవడం లేదు. పంట కోసం రక్తం చిందించడానికైనా, నెత్తురు కళ్లజూడటానికైనా సిద్ధమంటున్నడు. ఒకప్పుడు భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన రైతన్న, నేడు ఆ భూమిలో పండే పంట కోసం పోరు సల్పుతున్నడు. నాడు ప్రత్యేక తెలంగాణ అస్తిత్వం కోసం వలస పాలకులపై రాళ్లెత్తిన మానుకోట, నేడు తన అస్తిత్వానికే ముప్పు తెస్తున్న స్వరాష్ట్ర పాలకుల వైఖరిని నిరసిస్తూ మరోసారి రాళ్లెత్తింది. ఎరువుల దుకాణం ముందు నిప్పుపెట్టి అన్నదాతల గుండెల్లో మండుతున్న ఆగ్రహ జ్వాలల సెగను పాలకులకు తగిలేలా చేసింది. దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు పంటను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పాలనలో దొంగలా మారి ఎరువులు దోచుకునే పరిస్థితి వచ్చింది. ఓట్లేసిన పాపానికి పాలకులను ఏమీ అనలేక అన్నదాత తన చెప్పులతో తానే కొట్టుకునే దుస్థితి వచ్చింది. దీనంతటికి కారకులెవరు? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు? మన పక్కనున్న ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ పాపం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులది కాదా? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు?ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ,



ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ ఏడాది ఎగువన కురిసిన వర్షాలకు కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోని రిజర్వాయర్లన్నీ ముందుగానే నిండాయి. జూలై నెలలోనే కృష్ణమ్మ సంద్రానికి ఉరకలెత్తింది. దీంతో గతానికి భిన్నంగా రాష్ట్రంలో ముందే సాగు జోరందుకున్నది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 1.20 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగైనట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. నిరుడు ఇదే సమయానికి తెలంగాణలో 91.21 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగైంది. అంటే ఈ ఏడాది సుమారు 28 లక్షల ఎకరాలకు పైగా ఎక్కువ భూమి సాగులోకి వచ్చింది. ఇందులో అత్యధికం వరి పంటేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ లెక్కన సుమారు 10.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ నిపుణుల అంచనా. కానీ, మొద్దునిద్ర పోయిన కాంగ్రెస్ సర్కార్ ఎవుసాన్ని గాలికొదిలేసింది. ముందస్తు ప్రతిపాదనలు పంపించి, కేంద్రం నుంచి యూరియా సకాలంలో తెప్పించడంలో హస్తం ప్రభుత్వం విఫలమైంది. దానికితోడు పుట్టుకతోనే తెలంగాణపై కక్ష పెంచుకున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్, మరింత వివక్ష చూపించింది. దీంతో రైతులు నేడు రోడ్డున పడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు విరుద్ధంగా కేంద్రం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. ఇందులో ఆగస్టు నాటికి 8.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి పంపించాల్సి ఉంది. కానీ, తెలంగాణ రైతులపై సవతి తల్లి ప్రేమ అయినా చూపించడానికి మనస్కరించని కేంద్ర ప్రభుత్వం 5.12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే పంపించింది. అంటే, ఆగస్టు నాటికి సుమారు 3.18 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్టు లెక్క. చోటేభాయ్-బడేభాయ్ కలిసి పన్నిన ఈ కుట్రలో తెలంగాణ రైతాంగం బలైంది. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఒకరిపై మరొకరు నెపం నెడుతూ తప్పించుకోవాలని చూస్తున్నారు. యూరియా కొరత లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పగా, ఆపరేషన్ సిందూర్ కారణంగా చైనా నుంచి సకాలంలో యూరియా అందలేదని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు పొంతన లేకుండా మాట్లాడారు. ముగిసిందో, లేదో తెలియని ఆపరేషన్ సిందూర్‌కు యూరియాకు అసలు ఏం సంబంధం? ఒకవేళ అదే నిజమైతే ఆ వైఫల్యానికి ఎవరు కారణం? మరోవైపు యూరియా కొరత లేదని బుకాయిస్తూనే, రైతులకు లైన్లలో నిలబడే ఓపిక లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరియా అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడం హాస్యాస్పదం. రెండేండ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ పోరుకు, యూరియాకు ముడిపెట్టడమంటే మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టినట్టే. వాస్తవానికి, రాష్ట్రవ్యాప్తంగా లైన్లలో కనిపిస్తున్న వారందరూ చిన్న, సన్నకారు రైతులే. వారంతా పోట్లాడేది ఒక్క బస్తా యూరియా కోసమే. పెద్ద ఆసాములు, భూస్వాములు ఎక్కడా లైన్లలో నిలబడ్డ దాఖలాలు లేదు. మరి వారికి యూరియా ఎక్కడి నుంచి వస్తున్నది? ఇక్కడే అసలు మతలబు ఉంది. రాష్ట్రానికి వస్తున్న యూరియాలో సింహభాగం ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారు. వాటిని బ్లాక్ మార్కెట్‌లో బడా రైతులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నరు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర పాలకులకు తెలియనిది కాదు. కానీ, వారిపై చర్యలు తీసుకుంటే కమీషన్లు ముట్టవు కదా! అందుకే, చిన్న, సన్నకారు రైతుల పొట్టకొట్టి వాళ్లు కడుపు నింపుకొంటున్నరు. పొట్ట పగిలేలా యూరియా బుక్కుతున్నరు.

## అరకులో పర్యటించిన గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



అక్షర విజేత అరకులోయ: మండలంలో, చినలబుడు పంచాయితీ పకన కుడి గ్రామంలో, బెర్రీ బొరర్ పురుగు సోకిన కాఫీ పంటలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ గిరిజన, సంక్షేమ మరియుస్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు కాఫీ రైతులను కలిసి బెర్రీ బొరర్ పురుగులు సోకి కాఫీ పంటలు నష్ట పోయిన రైతులను కలిసి వారి ఒక సమస్యలను తెలుసుకున్నారు మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ కాఫీ పంట నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు బెర్రీ బొరర్ పురుగు నివారణకి చర్యలు చేపడతామని మళ్లీ ఇటువంటి పునరుతం కాకుండా చర్యలు తీసుకుంటామని బెర్రీ బోరార్ వ్యాధి నివారించేందుకు కాఫీ పరిశోధకులు ద్వారా నివారణ చర్యలు తెలుసుకోవడం జరిగిందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని మొక్కలు చనిపోతే ప్రభుత్వం నుంచి కొత్త మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దేశ విదేశాలలో అరకు కాఫీకి ఎంతో ప్రత్యేక పేరుపొందిందని అటువంటి కాపీ గింజలు పురుగు పట్టడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని పూర్తిస్థాయిలో రైతులకు అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె పకనకుడి కాఫీ రైతులకు హామీ ఇచ్చారు. సుమారు 80 ఎకరాల కాఫీ తోటలు నష్టపోవడం రైతులకు తీరని లోటు అని అన్ని విధాలుగా రైతులకు మేము అండగా ఉంటామని ఆమె అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార పర్యటన భాగంగా నూతనంగా రేషన్ కార్డులను స్మార్ట్ కార్డుగా రూపొందించిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నన్నారు. కొంతమంది లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు గిరి ప్రాంతాలలో కాఫీ తోటలకు ముఖ్యమంత్రి అభివృద్ధి బాటలోలో నడిచేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని అలాగే ప్రతి గ్రామంలో డోలి మోతలు లేకుండా తారు రోడ్లు నిర్మించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని కోట్లు నిధులు విడుదల చేశారని కూటమీ ప్రభుత్వంతో గిరిజనులకు అన్ని విధాల మేలే జరుగుతుందని సమావేశంలో ఆమె తెలిపారు. అరకు వేలి మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ మంత్రి చేతుల మీదగా అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి అల్లూరు జిల్లా కలెక్టర్,రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, అరకు ఇన్చార్జి సివేరి దొ న్నదొర, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అల్లూరు జిల్లా కలెక్టర్ కేఎస్ దినేష్ కుమార్ ఇన్చార్జి పిఓ , అభిషేక్ గౌడ్ సబ్ కలెక్టర్ సూర్య మాన్ పటేల్,టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీకే రుణాలు అందించడమే సెంట్రల్ బ్యాంక్ లక్ష్యం

**తక్కువ వడ్డీకే రుణాలు , డిపాజిట్లపై అధిక వడ్డీ**

**ఏజీఎం శ్రీనివాస నాయుడు వెల్లడి**





అక్షర విజేత మెంటాడ: తక్కువ వడ్డీతో రుణాలు అందించడమే మా లక్ష్యమని ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఏజీఎం అరసాడ శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంక్ విజయనగరం ఆదేశాల మేరకు చల్లపేట బ్రాంచి ఆఫీస్ సిబ్బంది తో మెంటాడ వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే రుణాలు అందిస్తుందని చాలామంది అపోహ పడుతున్నారు. చల్లపేట సెంట్రల్ బ్యాంక్ బ్రాంచి లో ఖాతాదారులకు అనేక రకమైన రుణాలు తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పింఛన్ యోజన, చెక్ బుక్ సదుపాయం, రూపే డెబిట్ కార్డ్ ( పరిమితి లేని లావాదేవేలు ఉచితంగా), ఆన్లైన్ ఫండ్ ట్రాన్స్ ఫర్ సదుపాయాలతో పాటు వ్యక్తిగత లోన్లు, ట్రాక్టర్ లోన్లు, మైనర్ ఇరిగేషన్( బోర్లు), కోళ్ల ఫారం, మేకలు గొర్రెలు రుణాలు, పొదుపు సంఘాలకు రుణాలు, సహకార విద్యా రుణం, గృహ తనఖారుణం, గృహ నిర్మాణం కొరకు రుణాలు, చిరు వ్యాపారాలకు రుణాలు నాబార్డ్ నిబంధనలు అనుసరించి సబ్సిడీ కూడా అందించడం జరుగుతుందని శ్రీనివాస్ నాయుడు ఖాతాదారులకు వివరించారు. ఖాతాదారులను పెద్ద సంఖ్యలో చేర్పించాలని, డిపాజిట్లు అధిక మొత్తంలో సేకరించాలని సిబ్బందికి అయన సూచించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులను దుస్సాలులతో సత్కరించారు. ఉపాధ్యాయుల ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ గొర్లె ముసలి నాయుడు, చల్లపేట బ్రాంచి మేనేజర్ పొంద్రంకి శ్రీనివాసరావు, పి ఎ సి ఎస్ సీఈవో వెంపడాపు ప్రసాదరావు, సన్మాన గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు గంద్రేటి అప్పలనాయుడు, మండల తిరుపతరావు,ముగడ ప్రభాకర్ ఆచారి, రెల్లి పైడి పు నాయుడు, బ్రాంచి సూపర్వైజర్ నారాయణరావు, పి చిరంజీవి, పి విశ్వేశ్వరరావు, మండల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తమ్మన పిలుపు**



అక్షర విజేత ఆలమూరు : డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరులోని శ్రీవినాయక కన్వెన్షన్‌లో ఈనెల 26న నిర్వహించబోయే వైఎస్సార్సీపీ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక కన్వెషన్ హాలులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పార్టీ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన నాయకులను ఘనంగా సత్కరించనున్నట్లు మండల కన్వీనర్ తమ్మన తెలిపారు. అలాగే ఏడాది కాలంలో అధికార కూటమి పార్టీ పాలన పరంగా విఫలమైన తీరును ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మండలస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి పాల్గొంటారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు, నాంద్ర నాగమోహన్‌రెడ్డి, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, కోలా నాని, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల వెలమ సంక్షేమ సంఘం

**పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జిగా చింతకాయల నియామకం**



అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట : కొప్పుల వెలమ సంక్షేమ సంఘం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులుగా చింతకాయల రాంబాబు ను నియమిస్తూ ఆంధ్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు ఆంధ్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కన్వీనర్, సభ్యులుజి సహ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం జరిగిన కమిటీ ప్రత్యేక సమావేశంలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్,అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు గా చింతకాయల రాంబాబు ను నియమించినట్లు ప్రకటించారు.తనను కొప్పుల వేలమ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా కన్వీనర్లు సహా కార్యవర్గ సభ్యులకు చింతల రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అపార భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాన్ని ఆపుకోవాలి**

**కృష్ణమ్మ జలాలు విషయంలో**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్**

**మాదిగ కుప్పం నియోజకవర్గ కో ఇంచార్జ్**

**వెంకటేష్ మాదిగ**

అక్షరవిజేత ,రామకుప్పం: కృష్ణమ్మ జలాలను తీసుకువచ్చిన అపార భగీరధుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా ద్వారా కృష్ణమ్మ జలాలు రావడం చూసి కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ప్రజలకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ఇలాంటి తప్పుడు దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా పరమ సముద్రం చెరువు నిండి మరవ చేరుకోవడానికి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ జలాలు చూస్తే చాలా ఆనందంతో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో ఎన్డీఏ కుటమి ప్రభుత్వం ప్రజలుకు ఇంత సంతోషంగా ఆనందంగా ఉన్నారంటే ఎన్నో సంవత్సరాల నుండి కరువు కుప్పం ప్రాంతంలో 1500 అడుగులు బోర్లు వేసిన నీరు అందకుండా రైతు గాని త్రాగునీటికి గాని వ్యవసాయం గాను ఎంతో కష్టపడుతున్నాయి నీరు అనేది సకల జీవులకు ప్రాణాధారం అటువంటి నీరు లేకుండా కుప్పం ప్రాంతంలో ఎన్నో ఇబ్బందులు పడితే వారు ఒక్కమాటలో చెప్పాలంటే తన జీవితం మొత్తం రాష్ట్ర ప్రజలకు అంకితం చేసి



దాదాపు 40 సంవత్సరాలు వెనుకబడినటువంటి కుప్పం ప్రాంతానికి అద్భుతమైన కార్యక్రమాలు అన్నిటికన్నా మించి హంద్రీనీవా కృష్ణమ్మ తల్లి శ్రీశైలంలో గోతి లింగంలో ఉన్నటువంటి శక్తి పీఠం నుండి కృష్ణమ్మ తల్లిని కుప్పంకు తీసుకొచ్చి పోలవరం మీదుగా అనుసంధానం చేసి శ్రీశైలం కంగుంది మల్లన్నను హంద్రీనీవా ద్వారా పరమసముద్రం చేరుకున్న కృష్ణమ్మ జలాలను కుప్పం అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో చరిత్రలో ఎవరికీ సాధ్యం కానటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని చేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తూ వేలాది లక్షలాది మంది ప్రజలు ఎన్నో తరాలకు సంబంధించిన భవిష్యత్తును అందించినటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలుతెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మాజీ కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర మాదిగ, రామకుప్పం మండలం ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు జయప్ప మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షుడు పలని మాదిగ,కుప్పం మండల అధ్యక్షుడు రాజేష్ మాదిగ, ప్రధాన మండల కార్యదర్శి వెంకటేష్ మాదిగ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ,శంకర్ మాదిగ, మురుగేష్ మాదిగ,శంకర్ గణేష్ మాదిగ,హరికృష్ణ, మురుగేష్,గణేష్ మాదిగ, నాగరాజు,బాబు,అమర్, హరి,మంజునాథ్,ఈశ్వర్ మాదిగలు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## చిలువూరు గ్రామం మాదిగ పల్లె అంగన్వాడీ కేంద్రానికి ఎదురుగా పంచాయితీ చెత్త ట్రాక్టర్ ...!

పసిపిల్లల ఆరోగ్య రక్షణకు విఘాతం కలిగిస్తూ

బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న

సంబంధిత అధికారులు

వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

పసిపిల్లలకు ఏదైనా ప్రాణాంతక వ్యాధి సంభవిస్తే

దానికి కారకులు ఎవరు ?

పసిబిడ్డలకు అనుకోని విధంగా ప్రాణాంతక

వ్యాధులు సంక్రమించి తాత్కారణంగా

ప్రాణ నష్టం సంభవిస్తే....?

పసిపిల్లల తల్లుల కడుపుకోతకు ఎవరు

బాధ్యత వహించాలి ?



అక్షర విజేత చిలువూరు: దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామం మాదిగపల్లెల సంబంధితస్థానిక పంచాయతీ అధికారులు ఉద్యోగుల నిర్వాకం బాధ్యతారాహిత్యం పసి పిల్లల ఆరోగ్య రక్షణకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. చిలువూరు గ్రామ పంచాయతీ పరిధిలో చెత్తాచెదారం తీసుకెళ్లే పారిశుధ్య వాహనం ( ట్రాక్టర్) ను అంగన్వాడీ పగలు పిల్లలు ఉన్న వేళల్లో రాత్రి వేళ అంగన్వాడీ కేంద్రానికి సమీపంలో ఎదురుగా నిలపడం వలన పార్కింగ్ చేయడం వలన సదరు వాహనం నుండి వెలువడే దుర్గంధం ఈగలు ముసారం వలన పసిపిల్ల ఆరోగ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడమే కారణంగా ప్రక్కనున్న కమిటీ హాలు పరిసరాల్లో సాయంత్రం స్థానిక ప్రజలు కాసేపు కూర్చోవాలన్నా ఇబ్బందికరమైన పరిస్థితులుఉత్పన్నమవుతున్నాయిచాలా కాలం నుండి ఇలానే దుస్థితి కొనసాగుతున్నది. పసిపిల్లల భద్రత ఆరోగ్య రక్షణ రీత్యా పంచాయితీ అధికారులకు సిబ్బందికి ఎంత చెప్పినా పెడచెవిన పెడుతున్నారు. అంతే కాకుండా స్థానిక పారిశుధ్య కార్మికులు సదరు వాహన చోదకుడు కావాలనే సదరు వాహనాన్ని అంగన్వాడి కేంద్రానికి ఎదురుగా ట్రాక్టర్ ను పార్కింగ్ చేస్తున్నారు. భవిష్యత్ లో వారి నిర్వాకం బాధ్యతారాహిత్యం వలన పసిపిల్లలకు ఏదైనా ప్రాణాంతక వ్యాధి సంభవిస్తే దానికి కారకులు ఎవరు ? పసిబిడ్డలకు అనుకోని విధంగా ప్రాణాంతక వ్యాధులు సంక్రమించి తాత్కారణంగా ప్రాణ నష్టం సంభవిస్తే పసిపిల్లల తల్లుల కడుపుకోతకు ఎవరు బాధ్యత వహించాలి ?ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పారిశుధ్య వాహనాన్ని అక్కడి నుండి తొలగించాలని ఎంత చెప్పినా వినకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న సంబంధిత అధికారులు జవాబుదారీ తనం లేకుండా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తూ పసిపిల్ల ఆరోగ్య భద్రత రక్షణలకు తీవ్ర విఘాతం కలుగజేస్తున్న సంబంధిత వ్యక్తులను పారిశుధ్య కార్మికులు డ్రైవర్ లను వెంటనే విధులు నుండి తొలగించాలని సస్పెండ్ చేయాలని చట్ట పరిధిలో వారిని కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నాం.....

# కెఎల్ యులో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథులు గా**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు.**

అక్షర విజేత వడ్డేశ్వరం: ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ , కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ సంయుక్త అధ్వర్యంలో శనివారం నాడు వడ్డేశ్వరంలోని కెఎల్ యు గ్రీన్ ఫీల్డ్ ప్రాంగణంలో ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిస్తూ స్థానికంగా పర్యావరణ అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత. ప్రతి చిన్న మార్పు పెద్ద ఫలితాలకు దారితీస్తుందన్నారు. ఇంట్లో నుంచే ప్రకృతి సంరక్షణ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతీ ఒక్కరు భాధ్యత తీసుకోవాలన్నారు. మనుషులకు సోకే అనేక రకాల వ్యాదులకు ఇంటి పెరడులో పెంచే మొక్కల ద్వారా వ్యాదులను నయం చేసుకోవచ్చునని తెలిపారు. నదులలో ప్యాక్టరీల వ్యర్థాలను పడేయడం వలన మానవ మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు.గుంటూరు జిల్లా అటవీశాఖ అధికారిణి ఎం.హిమ శైలజా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మన చుట్టూ ఉన్న పర్యావరణం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వనరులను కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ స్పృహ కలిగి ఉండాలన్నారు. తాడేపల్లి మండల తహసీల్దారు డి.సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి పేరుతో జరుగుతున్న భారీ నిర్మాణా వాతావరణ కలుషితం వలన నదులు, సముద్ర జీవ రాసులు పెద్దఎత్తున చనిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. దీని వలన జీవరాసుల పరిమితి తగ్గదల మానవాళికి ప్రమాద గంటికలు మోగిస్తున్నాయని అన్నారు. రాబోయే భవిష్యత్తు తరాల కోసం స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించగలిగితే అదే అసలైన అభివృద్ధిగా పరిగణించాలని సూచించారు. ఈ సందర్భంగా కెఎల్ యు డీన్ డాక్టర్ కెఆర్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, మొక్కలు నాటి సంరక్షించడం,



నీటి వనరులను పొదుపుగా వినియోగించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ వ్యవస్థాపకురాలు లీలాకుమారి ఏలూరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆకుకూరలు, కూరగాయలు పురుగు మందులు లేకుండా ఉత్పత్తి చేసేందుకు మిద్దె తోటలను తాము విజయవాడ వేదికగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వలన మానవ ఆయుష్షు పెరుగుతుందన్నారు. పురుగు మందులు వాడిన కూరగాయలు ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. చివరిగా మొక్కల పంపిణీ నిర్వహించగా, ప్రతి ఒక్కరికీ ఒక మొక్క అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణంపై ప్రజల్లో మక్కువ పెరిగి, రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించాలన్న సంకల్పం బలపడిందని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణం, మొక్కలు, ప్లాస్టిక్ నిషేధం వంటి విషయాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచనలత గారు, వైస్ చాన్సులర్ డాక్టర్జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగువారి,వైభవాన్ని భావితరాలకు అందించాలి....!

**నవ్యాంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి**

**సాంస్కృతికరంగంలో 5 విజ్ఞప్తులు..!**

**రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి**

**అమలులో సహకరిస్తాం...!**

**కళ్ళం రాజశేఖర్ రెడ్డి అమరావతి రాజధాని**

**జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు...!**

అక్షర విజేత మంగళగిరి: నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని సమగ్ర అభివృద్ధి జరగాలని నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు.నవ్యాంధ్ర చైతన్య వేదిక, ఊరురా జనవిజ్ఞానం, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక నివేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి సాంస్కృతిక రంగంలో 5 విజ్ఞప్తులు గురించి తెలియజేస్తూ కృష్ణానది




ఇరువైపులా అమరావతి రాజధాని కి హైదరాబాదు ట్యాంక్ బండ్ వలె అమరావతి రాజదానికి కృష్ణా నది ఒడ్డున అమరావతిట్యాంక్ బండ్ నిర్మించి తెలుగు ప్రసిద్ధ మహనీయుల విగ్రహాలను ప్రతిష్టించడం, నటరత్న ఎన్టీఆర్, ఘంటసాలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని, అమరావతిలో ఘంటసాల విగ్రహం, ఘంటసాల కళాక్షేత్రం నిర్మించాలి, ప్రమాదంలో ఉన్న తెలుగు భాషను కాపాడాలని, నవ్యాంధ్ర సమగ్రాభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం అమరావతి రాజధాని జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు డిమాండ్ల సాధనలో ప్రభుత్వానికి తగువిధంగా విన్నవించి అమలు చేసేందుకు సహకరిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర చైతన్య వేదిక కమిటీ సభ్యులు కట్టెపోగు ఉదయ భాస్కర్, నూతలపాటి నరహరి, కే. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు తగవు

### వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) అవినీతి లేని మంచి పరిపాలన అందిస్తున్న శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలు చేయడం తగదని తాడేపల్లిగూడెం వైన్ డీలర్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక హోటల్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల షాడో ఎమ్మెల్యే అంటూసోషల్ మీడియాలో కొన్ని అవాస్తవమైన ఆరోపణలు,విమర్శలు ప్రచారం కావడం దురదృష్టకర మంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎక్కడా ఒక పైసా కూడా అవినీతి లేకుండా నిజాయితీగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు. వైన్ షాపులు ప్రస్తుతం నష్టాల్లో నడుస్తున్నాయని వచ్చే సంవత్సరమైనా నష్టాలు భర్తీ అవుతాయనే ఆశతో వ్యాపారాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. లిక్కర్ సిండికేట్ దందా,ఇసుక దందా, రియల్ ఎస్టేట్ దందా, రేషన్ బియ్యం మాఫియా అంటూ ఊహాజనితమైన ఆరోపణలను వార్తల రూపంలో ప్రచారం చేయడం సరికాదని న్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పై బురద జల్లడమే లక్ష్యంగా ఈ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. గత ఎమ్మెల్యే అవినీతి విశ్వరూపం అందరూ చూశారని ప్రస్తుతం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సుపరిపాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. నిజాయితీగా పనిచేసే ఎమ్మెల్యేకు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు కిలపర్తి వెంకట్రావు,బడుగు వెంకటేశ్వరరావు (పెద్ద), ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి, మారిశెట్టి పోతురాజు, నున్న ఆనంద్, పంతం శేఖర్, బండారు వెంకటరావు, నరాలశెట్టి సంతోష్, చిరంజీవి, ఆచారి, తిరుపతిరావు మాట్లాడారు. పోతురాజు వ్యాఖ్యల పై జర్నలిస్టుల ఆగ్రహం

## తొగటి, వీర, క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి

### తొగటి, వీర, క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి





అక్షర విజేత మంగళగిరి : తొగటి, వీర, క్షత్రియ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని తొగటి, వీర, క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు శనివారం మంగళగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద గల ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ, తొగటి, వీర, క్షత్రియ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరుతూ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు చేనేత కులంలో తమ సామాజిక వర్గం వారు కీలకంగా ఉన్నారని గుర్తు చేశారు. తొగటి, వీర, క్షత్రియ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున మాట్లాడుతూ, తొగటి, వీర, క్షత్రియ కార్పొరేషన్ కోసం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేదని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించే చర్యల్లో భాగంగా తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులు కేటాయించాలని తమ సామాజిక వర్గ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంతంలోని పలు నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో ఓట్ల శాతం కలిగి ఉండి పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేసే సంఖ్యా బలం కలిగి ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు చొరవ చూపి తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర కోశాధికారి నరమాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లా కోటేశ్వరరావు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు పురం మల్లయ్య,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకట నారాయణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు మందపల్లి బాబు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు బొమ్మల వెంకట రత్నం రాష్ట్ర యువజన అధ్యక్షులు అరుణ్ కడప జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షులు చూపురి బాలయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షులు గంజి పురుషోత్తం, ప్రకాశం జిల్లా అధ్యక్షులు పల్లా మల్లికార్జున, ఏలూరు జిల్లా అధ్యక్షులు చాటరీ తదితరులు పాల్గొన్నారు.

## కాకరాపల్లి శ్రీ బాల వినాయక ఆలయం లో భారీ అన్న సమారాధన....





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ బాల వినాయక ఆలయంలో నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు బాల వినాయకుడికి ప్రత్యేక పూజలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈరోజు అనగా గురువారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం సాయంత్రం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, కోలాటం, తీన్మార్ డాన్స్ లతో గణపతి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి శ్రీ బాల వినాయకుడిని ప్రతి సంవత్సరం మా గ్రామ ప్రజలు గణపతి నవరాత్రులు నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తున్నారని, గణపతిని పూజించడం వలన మా గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, ఆయుష్ ఆరోగ్యాలతో,పాడి పంటలతో సుఖముగా జీవిస్తున్నారని ఈ సంవత్సరం కూడా గ్రామ పెద్దల సహకారంతో శ్రీ బాల వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి గంగాధర్, కీర్తి రాము, శివలంక అప్పారావు, లంక వెంకటరమణ, లంక బాబ్జి అనే అయ్యారావు, శివలంక దొరబాబు, దేవారపు శివాజీ, శివలంక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల పధకాలు అమలు కోరుతూ ఛలో విజయవాడ సెప్టెంబర్ 15 జయప్రదం చేయండి...

### అక్టోబర్ 1 జగ్గంపేట మహాసభకు తరలి రావాలని పిలుపు...



అక్షర విజేత కోటనందూరు : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందురుగ్రామం నుకాలమ్మతల్లి గుడి ,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 15 రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు చెక్కల రాజకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగ్గంపేటలో సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీలలో జరిగే జిల్లా మహాసభలకు అన్ని యూనియన్ల నుండి నాయకత్వం తరలి రావాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం నిలుపుదల చేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. 13 నెలలు గడుస్తున్నా సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల కోసం ఖర్చు చేయాల్సిన ఏ ఒక్క రూపాయి ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించాల్సిన అవసరం లేకపోయినా, సంక్షేమ బోర్డులో మూడు వేల కోట్ల రూపాయల నిధులు ములుగుతున్నా ఆపదలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడానికి కూటమినేతలకు మనసు రాకపోవడాన్ని విమర్శించారు. తక్షణం భావన నిర్మాణ కార్మికుల పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు మండల సిఐటియు ఎస్.కె పద్మ పి నాగేశ్వరరావు సూరిబాబు రమణ ఏసు రాము అప్పారావు సత్తిబాబు సత్యనారాయణ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర పోలీస్ స్టేషన్లో ఆరు ద్విచక్ర వాహనాలు వేలం

### ఎస్సై కే సీతారాములు



అక్షర విజేత మెంటాడ: మద్యము నాటు సారాయి అక్రమంగా తరలిస్తున్నప్పుడు పోలీస్ దాడులలో పట్టుబడిన ఆరు ద్విచక్ర వాహనాలను ఈనెల 8వ తేదీ సోమవారం ఆంధ్ర పోలీస్ స్టేషన్లో వేలం వేస్తారని ఆసక్తి కలవారు ఆధార్ కార్డు జిరాక్స్ తో పాల్గొనాలని ఆంధ్ర సబ్ ఇన్స్పెక్టర్ కే సీతారాములు తెలిపారు

# వేద స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





అక్షర విజేత చిలకలూరిపేట : స్థానిక చిలకలూరిపేట లోని వేద స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ పుష్పగుచ్చములతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పడిన ప్రత్యేక అసెంబ్లీలో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శవంతమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పగుచ్చములతో నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప ఉపాధ్యాయ దినోత్సవం గురించి తెలియజేస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ వారి జీవితము మొదట ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి తదుపరి మన దేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పదవనలంకరించి ఉపాధ్యాయులందరకు ఆదర్శవంతమైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు జ్ఞానము పంచే విజ్ఞాన గనులు వారు కరిగిపోతున్న కొవ్వొత్తి వలె ఆ వెలుగుతో విద్యార్థులకు జ్ఞానమనే కాంతిని కలిగిస్తూ తమ జీవితాన్ని సార్ధకవంతము చేసుకుంటారు అలాంటి ఆదర్శవంతమైన ఉపాధ్యాయులను సత్కరించుకోవటం మన బాధ్యత అని తెలిపారు. అలాగే అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి ఉపాధ్యాయులను ఉద్దేశించి ఉపాధ్యాయులు తలచుకుంటే విద్యార్థులను అత్యున్నతమైనటువంటి ప్రతిభా సామర్థ్యాలను కలిగించి దేశ పురోగతికి తోడ్పడేట్లు చేయగలరు. ఉపాధ్యాయుల అంకితభావము మరువలేనిది అని తెలిపారు. తరగతి గదిలో దేభవిష్యత్తు ఉంటుందని చాటిచెప్పిన వారు సర్వేపల్లి. అలాగే పాఠశాల ఆపరేషన్ హెడ్ ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం పూర్వజన్మ సుకృతముగా ఉపాధ్యాయుడు లేనిదే దేశ భవితవ్యం పురోగతి లేదు అటువంటి ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అహర్నిశలు శ్రమించిన వారిని గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ ఉపాధ్యాయ వృత్తి కత్తి మీద సాము లాంటిది ఉపాధ్యాయులు వారు వృత్తిని సక్రమంగా నెరవేర్చినప్పుడే తల్లిదండ్రులకు ఆకాంక్ష సార్థకవం సార్థకవంతమవుతుందని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అటువంటి ఉపాధ్యాయులు వారి యొక్క సుప్రయోజనాలు కూడా వదులుకొని విద్యార్థుల భావి భారత జీవితాన్ని సుఖమయం చేయడానికి అకుంఠిత దీక్షతో ఆత్మవిశ్వాసముతో ఉద్యమంజించి వారికి వారే సాటి అనిపించుకుంటారు అందుకే మన ఆర్యులు గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ అని అన్నారు గురువుగారు విద్యార్థుల జీవితంలో వెలుగును నింపి అజ్ఞానమనే చీకటిని పారద్రోలి వారి జీవితముతో పాటు దేశ భవిష్యత్తును కూడా కాపాడేటట్లుగా వారిని మలచగలరు అటువంటి ఉపాధ్యాయులు వారి యొక్క శ్రమను గుర్తించి గౌరవించడంలో మనందరి బాధ్యత అని గుర్తు తెచ్చుకోవాలి ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ ఆపరేషన్ హెడ్ జోసఫ్ ఇంచార్జి శ్రీ లక్ష్మి, పి ఈ టి మనోహర్ ఉపాధ్యాయ బృందము ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు





# గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు): గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం కే పెంటపాడు, మోంజిపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన రెండు కోట్ల రూపాయల నిధులతో త్రాగునీరు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. మౌంజీపాడులో ఓహెచ్ ఎస్సార్, వాటర్ హీటర్ నిర్మాణం కొరకు 64 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దోపిడి గురైన ఈ రాష్ట్రం నారా చంద్రబాబు నాయుడు ఆశయాలతో నరేంద్ర మోడీ ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ చేయూతతో అభివృద్ధి చెందుతోంది అన్నార. ప్రతి గ్రామాన్ని బంగారు గ్రామంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాంజిపాడు స్మశాన వాటిక అభివృద్ధికి 10 లక్షల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చారంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పైపులైను వేసి ఎన్నో ఏళ్ళు అయిందని ఆ పైపులైను పూర్తిగా పాడుబడిపోయి మంచినీరు కలుషితం అవుతుందంటూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లానని ఆయన సానుకూలంగా స్పందించారనీ చెప్పారు. ఎక్కడైతే పైపులైను పాడైపోయిందో నాణ్యత మైన పైపులు వేసి సురక్షిత నీటిని ప్రజలకు అందజేస్తామన్నారు. రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. జల జీవన మిషన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు ఇచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. జలజీవనం మిషన్ ద్వారా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు మాంజిపాడులో రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని శంకుస్థాపన చేశామని ఈ గ్రామం డెల్టా ప్రాంత గ్రామం ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని వేసవికాలం తాగునీటి సమస్య రాకుండా 64, లక్షల రూపాయలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తున్నామని తొందర్లోనే ఈ గ్రామానికి మంతినీటి సౌకర్యం కల్పించే విధంగా కే పెంటపాడు మాంజిపాడు రెండు గ్రామాలకు సుమారు 2, కోట్ల రూపాయలు నిధులతో నాణ్యత మైన ట్యాంకులను పైపులైనులను వేయిస్తున్నామని అన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఈరోజు జలజీవని మిషన్ ద్వారా శంకుస్థాపన ప్రారంభోత్సవానికి నన్ను కూడా భాగస్వామిలు చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ అదేవిధంగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చేస్తున్న కృషికి అభినందనీయం అని రాష్ట్ర కేంద్ర నిధులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం చాలా ఆనందదాయకం అన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని న్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ం

# రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



అక్షర విజేత రావులపాలెం : గురుపూజోత్సవం సందర్భంగా 6 9 2025 తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రావులపాలెం ప్రాంగణం నందు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి, సి ఆర్ సి ప్రెసిడెంట్ నాగమోహన్ రెడ్డి సత్య సాయి సంస్థల అధ్యక్షులు మన్యం పర్వత వర్ధన్ విచ్చేశారు. అనంతరం గవర్నమెంట్ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనకిరెడ్డి, జక్కంపూడి రామకృష్ణ ,కొవ్వూరి వెంకటరెడ్డి ,పిచ్చెట్టి చిన్నారావు ,కంచర్ల మాణిక్యాలరావు, దుల్ల వెంకటేశ్వరరావు ,చిన్న కె.వి, నాగ శేఖర్ రెడ్డి, పడాల కృష్ణారెడ్డి , తదితరులు ముందుగా భారతదేశ ఉపరాష్ట్రపతి గా పని చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా సత్కరించారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గొప్ప పండితుడు భారతరత్న తొలి ఉప రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజునే టీచర్స్ డే గా భారతీయులందరూ జరుపుకుంటున్నారని దాని వెనక ఒక కారణం ఉందని నిజానికి రాధాకృష్ణన్ ఒక గొప్ప ఫిలాసఫర్ మానవ వాది మాత్రమే కాదు ఆయన గొప్ప పండితుడు కూడా సర్వేపల్లి రాధాకృష్ణన్ 1962లో రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయములో అతని వద్ద చదువుకున్న విద్యార్థులందరూ కలిసి అతని పుట్టిన రోజు నా సెప్టెంబర్ 5న గ్రాండ్ గా జరపాలనుకున్నారు ఇందుకు మీ బర్తడే వేడుకల మేము చేసుకోవచ్చా మాస్టారు అని వారందరూ కలిసి రాధాకృష్ణను అడిగారు వారికి బదిలిస్తూ తన జన్మ దినన్నాన్ని ప్రత్యేకంగా జరుపుకునే బదులు సెప్టెంబరు ఐదు న ఉపాధ్యాయుల దినోత్సవం గా పాటిస్తే అది తనకు ఎంతో గర్వకారణమని రాధాకృష్ణన్ తెలిపారు. అలా ఆరోజు నుంచి రాధాకృష్ణన్ జన్మ దినం అయినా సెప్టెంబర్ 5న భారతీయులందరూ టీచర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది అని అన్నారు. అనంతరం కాలేజీ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి మాట్లాడుతూ మనం జీవితంలో ఉన్నత స్థాయి గురువుకు ఇస్తాం అజ్ఞానమనే చీకటిలో ఉన్న వారిని విజ్ఞానమే మార్గంలో నడిపించే ఏకైక వ్యక్తి గురువు ఏ దానం చేసిన కరిగిపోతుంది కానీ విద్యాదానం చేస్తే తుది శ్వాస వరకు వారితోనే ఉంటుందని అలాంటి గొప్ప దానాన్ని చేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులని సాక్షాత్ ఆ పరబ్రహ్మతో పోల్చాలి .పెద్దలు జీవితంలో స్థిరపడడానికి జీవితంలో గొప్పగా కొనసాగడానికి విలువైన పాఠాలు నేర్చుకోవడంలో గురువుల తర్వాతే ఎవరైనా అని కొనియాడారు. తదుపరి మన్యం పర్వత వర్ధన్ మాట్లాడుతూ రాను రాను ఉపాధ్యాయుల అంటే తగ్గిపోతున్న గౌరవ మర్యాదలు పెరిగేలాగా విద్యార్థులకు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర తల్లిదండ్రుల బాధ్యత విద్యార్థుల శ్రేయస్సుకు ఉపాధ్యాయులు చేసే కృషిని తెలుసుకోవాలని అన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి





అక్షర విజేత చిలకలూరిపేట : ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందచేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్యసేవల కోసం తగినంత ఆర్థిక సహాయం అందించాలని పలువురు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేశారు. వారి వినతులు పరిశీలించిన ప్రభుత్వం తాజాగా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులు మంజూరుచేసింది. 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24.76లక్షల విలువైన చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## నాదెండ్ల మండలం గణపవరం గ్రామం లో అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమం



అక్షర విజేత గణపవరం : నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలో మండలనేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ , యువ నాయకుడు మండలనేని చరణ్ తేజ , మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్పర్సన్ రఫాని, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సదాశివరావు , అలాగే జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసియన్ అడ్మైరబుల్ అచీవర్స్- 2025 లో అమలాపురం డాక్టర్ యెనుముల విశ్వకనకం

### అమలాపురం విద్యా రంగానికి అపూర్వ గౌరవాన్ని



అక్షర విజేత రావులపాలెం : డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తున్న డాక్టర్ యెనుముల విశ్వ కనకం. ఆసియా ఖండ స్థాయిలో విశిష్టమైన సేవలందిస్తున్న ప్రతిభావంతులను ఎంపిక చేసి గౌరవించే "ఆసియన్ అడ్మైరబుల్ అచీవర్స్ %-% 2025" పుస్తకంలో ఆయనకు స్థానం దక్కడం విశేషం. ఈ విజయంతో అమలాపురం పేరు ఆసియా స్థాయిలో ప్రతిధ్వనించింది. ఆసియా ఖండంలోని జపాన్, కొరియా, చైనా, సౌదీ అరేబియా, కువైట్ తదితర దేశాల ప్రముఖులతోపాటు డాక్టర్ విశ్వ కనకం ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం గర్వకారణం. నిస్వార్థ పూర్వకంగా సమాజానికి, విద్యారంగానికి అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆసియన్ అచీవర్స్గా ఎంపిక చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. డాక్టర్ విశ్వ కనకం గత 33 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎన్నో తరాల విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారు. ఆయన శిష్యులు దేశవ్యాప్తంగా డాక్టర్లు గా, లెక్చరర్లు గా, ఉపాధ్యాయులు గా, ప్రిన్సిపాల్స్ గా, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడి సమాజానికి సేవలందిస్తున్నారు. ఆయన విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషి అందరినీ ఆకట్టుకుంటోంది. 2016లో నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పీహెచ్.డి పొందిన ఆయనకు 2022లో గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టా లభించింది. అదే సంవత్సరం మదర్ థెరిసా గోల్డ్ మెడల్ అవార్డు అందుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి కారణంగా ఇప్పటికే పలు అవార్డులు, ప్రశంసలు ఆయనను వరించాయి.ఇప్పుడు ఆసియా స్థాయి గుర్తింపు డాక్టర్ విశ్వ కనకం వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా అమలాపురం విద్యా రంగానికి గౌరవాన్ని తెచ్చిందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. " విశ్వకనకం వంటి అంకితభావం కలిగిన అధ్యాపకులు మరింత ముందుకు వస్తేనే విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని " ఈ సందర్భంగా రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు.అనంతరం విశ్వకనకం సహా అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.తమను ఇటువంటి స్థానంలో ఉంచిన ఉపాధ్యుడుకి శిష్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చారిత్రాత్మక క్షణం..!

## తొలి 'మేడ్ ఇన్ ఇండియా' చిప్ అందుకున్న ప్రధాని మోదీ



భారతదేశం సెమీకండర్టర్ల రంగంలో వేగంగా కదులుతోంది. ప్రధానమంత్రి మోదీ మంగళవారం (సెప్టెంబర్ 2) ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. మంత్రి వైష్ణవ్ విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. మంత్రి వైష్ణవ్ విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. నేటి సాంకేతికతకు సెమీకండక్టర్లు చాలా ముఖ్యమైనవి. ఆరోగ్య సంరక్షణ, రవాణా, కమ్యూనికేషన్, రక్షణ, అంతరిక్షం వంటి ముఖ్యమైన వ్యవస్థలలో ఇది ఉపయోగించడం జరుగుతుంది. చైనా-అమెరికా మధ్య నిజమైన యుద్ధం చిప్ పర్యావరణ వ్యవస్థకు సంబంధించినదే. ప్రపంచం మొత్తం డిజిటల్, ఆటోమేషన్ వైపు కదులుతున్నందున, ఆర్థిక భద్రత, వ్యూహాత్మక స్వాతంత్ర్యం కోసం సెమీకండక్టర్లు అవసరం అయ్యాయి. ప్రపంచంలోని ప్రతి దేశం దానిలో స్వావలంబన పొందాలని కోరుకోవడానికి ఇదే కారణం. భారతదేశం కూడా ఈ దిశలో వేగంగా కదులుతోంది. ప్రధానమంత్రి మోదీ మంగళవారం (సెప్టెంబర్ 2) ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. 2021 నుండి దేశంలో 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. దీనిపై 18 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం, ప్రధానమంత్రి దార్శనిక ఆలోచనతో కొత్త ప్రారంభం కోసం మేము మొదటిసారి కలిశామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మేము ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను ప్రారంభించాము. కేవలం 3.5 సంవత్సరాలలో, ప్రపంచం భారతదేశం వైపు నమ్మకంగా చూస్తోంది. నేడు, దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల తయారీ వేగంగా జరుగుతోంది. ఇప్పుడే మొదటి "మేడ్-ఇన్-ఇండియా" చిప్‌ను ప్రధాని మోదీకి అందించామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించనున్న ప్రధాని మోదీ.. 2,500 మంది విదేశీ ప్రతినిధులు హాజరు



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీలోని యశోభూమిలో 'సెమికాన్ ఇండియా 2025'ను ప్రారంభిస్తారు. నేటి నుండి సెప్టెంబర్ 4 వరకు జరిగే ఈ సమావేశం భారతదేశంలో బలమైన, దృఢమైన, స్థిరమైన సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశాలకు 48 దేశాల నుండి 2500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం (సెప్టెంబర్ 2) సెమికాన్ ఇండియా-2025ను ప్రారంభిస్తారు. ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీలోని యశోభూమిలో జరిగే ఈ సమావేశం లక్ష్యం భారతదేశ సెమీకండక్టర్ రంగాన్ని ప్రోత్సహించడం. ప్రధాని మోదీ బుధవారం కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఈఓ రౌండ్‌టేబుల్‌లో పాల్గొంటారు. ఈ మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు 48 దేశాల నుండి 2500 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సెమినార్ ద్వారా భారతదేశంలో బలమైన, దృఢమైన, స్థిరమైన సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన పేర్కొంది. సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ పురోగతి, సెమీకండక్టర్ ఫ్యాబ్, అధునాతన ప్యాకేజింగ్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల సంసిద్ధత, స్మార్ట్ తయారీ, పరిశోధన, అభివృద్ధిలో ఆవిష్కరణ, కృత్రిమ మేధస్సు, పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర స్థాయి విధానం అమలు మొదలైన అంశాలపై సెషన్లు నిర్వహించడం జరుగుతుందని పీఎంవో ప్రకటన తెలిపింది. అదనంగా, ఈ కార్యక్రమం డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ (%ఱూ×%) పథకం కింద చొరవలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి, అంతర్జాతీయ సహకారాలు, భారతదేశ సెమీకండక్టర్ రంగానికి భవిష్యత్తు రోడ్‌మ్యాప్‌పై చర్చించనున్నారు. దేశరాజధానిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 48 కంటే ఎక్కువ దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు, 50 కంటే ఎక్కువ మంది ప్రపంచ ప్రముఖులు, 150 కంటే ఎక్కువ మంది వక్తలు, 350 మంది కంటే ఎక్కువ మంది ప్రదర్శనకారులు సహా 20,750 మందికి పైగా పాల్గొననున్నారు. ఇందులో ఆరు దేశాల రౌండ్ టేబుల్ చర్చలు ఉంటాయి. శ్రామిక శక్తి అభివృద్ధి, స్టార్టప్‌ల కోసం కంట్రీ పెవిలియన్‌లు, ప్రత్యేక పెవిలియన్‌లు కూడా ఉంటాయి. సెమీకండక్టర్ డిజైన్, తయారీ, సాంకేతిక అభివృద్ధికి భారతదేశాన్ని ఒక కేంద్రంగా ప్రదర్శించాలనే ప్రధానమంత్రి దార్శనికతను ముందుకు తీసుకువెళుతూ, 2022లో బెంగళూరులో, 2023లో గాంధీనగర్‌లో, 2024లో గ్రేటర్ నోయిడాలో సమావేశాలు జరుగాయని ప్రకటన పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల జపాన్ పర్యటన సందర్భంగా, భారతదేశం-జపాన్ 21 ముఖ్యమైన ఒప్పందాలపై సంతకం చేశాయి. వీటిలో సెమీకండక్టర్లు, %ూ×% రంగంలో సహకారం ప్రముఖమైనది. ఈ పర్యటన సందర్భంగా, ప్రధాని మోదీ టోక్యో ఎలక్ట్రాన్ యొక్క సెమీకండక్టర్ ప్లాంట్‌ను సందర్శించారు. అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. సెమీకండక్టర్ పరికరాలు, సామగ్రిలో జపాన్‌ను ప్రపంచ నాయకుడిగా పరిగణిస్తారు. భారతదేశం-జపాన్ ఒప్పందంలోని ఒక అంశం ఏమిటంటే, జపాన్ సాంకేతిక పరిజ్ఞానాల తయారీని భారతదేశానికి బదిలీ చేయాలి. తద్వారా చైనాపై ఆధారపడటం తగ్గించవచ్చు, ఆర్థిక భద్రతను పెంచవచ్చు.

## బజాజ్ దూకుడు.. బెస్ట్ సెల్లింగ్ బైక్‌గా పల్సర్.. ఏ మోడల్ ఏ స్థానంలో తెలుసా?

%దీవర్ ావశ్రీశ్రీఅఅస్త్ర ధీుఖియ ౹ాబశ్రీయితీ%: ఈ నెలలో కంపెనీ మొత్తం 1,30,077 యూనిట్లను విక్రయించింది. ఇది జూలై 2024లో అమ్ముడైన 1,54,771 యూనిట్ల కంటే దాదాపు 16% తక్కువ. ఇప్పుడు బజాజ్ మోడల్ వారీగా అమ్మకాల నివేదిక ఎలా ఉందో, వార్షిక అమ్మకాలు మునుపటి నుండి ఎంత మారిపోయాయో చూద్దాం..బజాజ్ ఆటో లిమిటెడ్ భారత ద్విచక్ర వాహన మార్కెట్లో అతిపెద్ద కంపెనీలలో ఒకటి. ఈ కంపెనీ వద్ద సరసమైన %జు%100 నుండి ప్రసిద్ధ పల్సర్ సిరీస్ వరకు అనేక మోడళ్లు ఉన్నాయి. అయినప్పటికీ బజాజ్ మొత్తం అమ్మకాలు జూలై 2025లో తగ్గాయి. ఈ నెలలో కంపెనీ మొత్తం 1,30,077 యూనిట్లను విక్రయించింది. ఇది జూలై 2024లో అమ్ముడైన 1,54,771 యూనిట్ల కంటే దాదాపు 16% తక్కువ. ఇప్పుడు బజాజ్ మోడల్ వారీగా అమ్మకాల నివేదిక ఎలా ఉందో, వార్షిక అమ్మకాలు మునుపటి నుండి ఎంత మారిపోయాయో చూద్దాం. ఇది కూడా చదవండి: సెప్టెంబర్ 1 నుంచి మారిన కీలక మార్పులు ఇవే..సామాన్యుడిపై ఎఫెక్ట్

బజాజ్ బెస్ట్ సెల్లింగ్ బైక్‌గా పల్సర్:

బజాజ్ అత్యంత ప్రజాదరణ పొందిన సిరీస్ పల్సర్ జూలై 2025లో కూడా మొదటి స్థానంలో నిలిచింది. కంపెనీ 79,812 యూనిట్లను విక్రయించింది. అయితే గత సంవత్సరం జూలై 2024 లో ఈ సంఖ్య 95,789 యూనిట్లు. అంటే అమ్మకాలలో దాదాపు 16.67% తగ్గుదల కనిపించింది.

## తగ్గేదేలే.. భారీగా పెరుగుతున్న బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..

బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి. అంతేకాకుండా వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతున్నాయి. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు కొనసాగుతుంటాయి..బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి. అంతేకాకుండా వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతున్నాయి. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు కొనసాగుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే.. మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, అనిశ్చితి, ట్రంప్ సుంకాల ప్రభావంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తాజాగా.. కూడా పసిడి, వెండి ధరలు పెరిగాయి.. సెప్టెంబర్ 2 2025 మంగళవారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధర స్వల్పంగా పెరిగింది. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.10 మేర ధర పెరిగి.. రూ.1,05,890 గా ఉంది.22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర ధర పెరిగి.. రూ.97,060 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,26,100లుగా ఉంది.అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,05,890 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,060 ఉంది. కిలో వెండి ధర రూ.1,36,100 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,05,890, 22 క్యారెట్ల ధర రూ.97,060 ఉంది. వెండి కిలో ధర రూ.1,36,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,040, 22 క్యారెట్ల ధర రూ.97,210 లుగా ఉంది. కిలో వెండి ధర



రూ.1,26,100 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,05,890, 22 క్యారెట్ల ధర రూ.97,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,26,100 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.97,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,36,100 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,05,890, 22 క్యారెట్ల ధర రూ.97,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,100 ఉంది. గమనిక.. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# అదిరే ఆఫర్ అంటే ఇదీ.. అతి తక్కువ ధరకే డైలీ 3% డేటా.. జియో, ఎయిర్‌టెల్‌కు బీఎస్ఎన్ఎల్ షాక్..

జియో, ఎయిర్‌టెల్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి బిఎస్ఎన్ఎల్ ఒక కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ ధర రూ. 300 కంటే తక్కువ ఉండడంతో పాటు అదిరే ప్రయోజనాలను అందిస్తుంది. ఎయిర్‌టెల్ లేదా జియో రెండూ ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లో అందిస్తున్న వాటిని అందించలేవు.ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్.. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి పోటీ ఇస్తోంది. అదిరే ఆఫర్లతో కస్టమర్లను అట్రాక్ట్ చేస్తోంది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం ప్రత్యేకమైన రూ. 299 ప్లాన్‌ను తిరిగి ప్రవేశపెట్టింది. గతంలో ఈ ప్లాన్‌లో రోజుకు 1.5 జీబీ డేటా మాత్రమే లభించేది.. కానీ ఇప్పుడు దాని ప్రయోజనాలు రెట్టింపు అయ్యాయి. దీనితో ఈ ప్లాన్ ఇప్పుడు రోజుకు 3 జీబీ డేటాను అందిస్తోంది.డబుల్ ధమాకా ప్లాన్..బీఎస్ఎన్ఎల్ తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ ప్లాన్ గురించి ప్రకటించింది. ఈ కొత్త ఆఫర్‌తో రూ. 299 రీఛార్జ్ ప్యాక్‌లో వినియోగదారులు 30 రోజుల పాటు రోజుకు 3 జీబీ డేటాను పొందుతారు. దీని ప్రకారం, ఒక నెలలో మొత్తం 90 జీబీ డేటా లభిస్తుంది. సాధారణంగా చాలా ప్లాన్‌లు 28 రోజుల వ్యాలిడిటీని అందిస్తాయి. కానీ ఈ ప్యాక్ పూర్తి 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. డేటాతో పాటు ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా లభిస్తాయి. ఇంత తక్కువ ధరలో ఈ స్థాయిలో ప్రయోజనాలను జియో లేదా ఎయిర్‌టెల్ వంటి ప్రైవేట్ సంస్థలు అందించలేకపోతున్నాయి. అందుకే ధరల పెరుగుదల తర్వాత చౌకైన ప్లాన్‌ల కోసం చూస్తున్న వినియోగదారులకు ఈ ప్లాన్ ఒక మంచి ఎంపికగా నిలుస్తుంది.మరో చౌకైన ప్లాన్ రూ. 299 ప్లాన్ మీకు ఖరీదైనదిగా అనిపిస్తే, బీఎస్ఎన్ఎల్ మరొక చౌకైన ప్లాన్‌ను కూడా అందిస్తోంది. రూ. 199 ప్లాన్‌తో మీరు 30 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 2 జీబీ డేటా, అన్ లిమిటెడ్ కాలింగ్ ప్రయోజనాలను పొందవచ్చు. ఈ




ప్లాన్‌లో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. రూ. 200 లోపు ధరలో ఎక్కువ డేటా, అపరిమిత కాలింగ్‌ను కోరుకునే వినియోగదారులకు ఈ ప్లాన్ బెస్ట్ అని చెప్పొచ్చు. బీఎస్ఎన్ఎల్ ఈ రెండు ప్లాన్‌లతో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇస్తూ తన వినియోగదారులను పెంచుకోవాలని చూస్తోంది.

# వారెవ్వా.. ఇంట్లో కూర్చొనే నెలకు రూ. 17,500 సంపాదన.. ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..

ఇంట్లో కూర్చొని కూడా మంచి ఆదాయాన్ని సంపాదించవచ్చు. రూ.లక్ష రూపాయల పెట్టుబడి మీకు ప్రతి నెలా 17,500 రూపాయల వరకు ఆదాయాన్ని ఇస్తుంది. ఏకంగా 30 సంవత్సరాలు మీరు ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ గొప్ప పెట్టుబడి మార్గం యొక్క పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..చాలామంది ప్రజలు తక్కువ పెట్టుబడి పెట్టడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని అనుకుంటారు. కానీ ఆర్థిక నిపుణులు ఈ ఆలోచనను పూర్తిగా మార్చేస్తున్నారు. కేవలం రూ.1 లక్ష ఏకమొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే అది దీర్ఘకాలంలో కోట్లాది రూపాయల సంపదగా మారడమే కాకుండా ప్రతి నెలా ఒక స్థిరమైన ఆదాయాన్ని కూడా అందిస్తుందని చెబుతున్నారు.రూ.లక్ష పెట్టుబడితో రూ.17,500 నెలవారీ ఆదాయం..?మీరు ఒక ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో రూ.1 లక్షను ఒకేసారి పెట్టుబడి పెట్టి దానిపై సగటున 12శాతం వార్షిక రాబడిని పొందుతారని అనుకుందాం. 30 సంవత్సరాల తర్వాత ఈ మొత్తం సుమారుగా రూ.30 లక్షల వరకు పెరుగుతుంది. పన్నులు పోగా మీకు దాదాపు రూ.26.5 లక్షలు మిగులుతాయి. ఈ మొత్తాన్ని సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ ద్వారా హైబ్రిడ్ లేదా డెట్ ఫండ్స్‌కు బదిలీ చేస్తారు. ఈ ఫండ్స్ సాధారణంగా సురక్షితమైనవి. దాదాపు 7శాతం రాబడిని అందిస్తాయి. ఈ ప్లాన్ ద్వారా మీరు మీ మొత్తం నుంచి 30 సంవత్సరాల పాటు ప్రతి నెలా రూ.17,500 విత్ డ్రా చేసుకోవచ్చు. మొత్తంగా మీరు రూ.లక్ష పెట్టుబడి నుండి సుమారుగా రూ.63 లక్షలు పొందుతారు. ఈ విధానం చిన్న మొత్తాలను కూడా దీర్ఘకాలంలో ఎంత శక్తివంతంగా మార్చగలదో స్పష్టంగా తెలియజేస్తుంది.పెట్టుబడి పెట్టడానికి సరైన సమయం..?పెట్టుబడి పెట్టడానికి ఎప్పుడూ ఒక నిర్దిష్ట సమయం అంటూ ఉండదు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో, ముఖ్యంగా ఈక్విటీ ఫండ్స్‌లో మీరు ఎంత త్వరగా పెట్టుబడి పెడితే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది. దీనికి ప్రధాన కారణం కాంపౌండింగ్ సూత్రం. దీని ప్రకారం మీరు మీ పెట్టుబడిపై వచ్చే రాబడికి కూడా ఆదాయాన్ని పొందుతారు. దీనివల్ల మీ సంపద గణనీయంగా పెరుగుతుంది. లంప్సమ్: తేడా ఏమిటీ?మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి రెండు సాధారణ మార్గాలు ఉన్నాయి.సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్: దీనిలో మీరు ప్రతి నెలా ఒక నిర్ణీత మొత్తాన్ని పెట్టుబడి పెడతారు. ఇది క్రమశిక్షణతో కూడిన పెట్టుబడికి సహాయపడుతుంది.



మార్కెట్ ఒడిదుడుకులను సమతుల్యం చేస్తుంది.లంప్సమ్ ఇన్వెస్ట్‌మెంట్: దీనిలో మీరు ఒకేసారి పెద్ద మొత్తాన్ని పెట్టుబడి పెడతారు. మార్కెట్ తక్కువగా ఉన్నప్పుడు ఈ పద్ధతి లాభదాయకంగా ఉంటుంది. ఈ పద్ధతితో ఆర్థిక భవిష్యత్తు గురించి ఆందోళన చెందకుండా, ఒక చిన్న పెట్టుబడితో కూడా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే పెట్టుబడి పెట్టే ముందు ఆర్థిక సలహాదారుని సంప్రదించడం మంచిది.

# పోస్ట్ ఆఫీస్ బంపర్ స్కీమ్.. ఒకసారి పెట్టుబడి పెడితే 10 లక్షల లాభం..

మీరు ఆర్థిక భద్రతతో పాటు రాబడికి హామీ ఉన్న చోట మీ డబ్బును పెట్టుబడి పెట్టాలనుకుంటే.. పోస్టాఫీస్ లోని వివిధ పథకాలు బెస్ట్ ఎంపిక. ఈ రోజు మనం పోస్ట్ ఆఫీస్ లో సరికొత్త గొప్ప పథకం గురించి తెలుసుకుందాం.. ఈ పథకంలో, మీరు ఒకసారి డబ్బు పెట్టుబడి పెట్టడం ద్వారా పెట్టుబడి కాకుండా... 10 లక్షల రూపాయల ప్రత్యక్ష లాభం సంపాదించవచ్చు. మరి పోస్ట్ ఆఫీస్ బంపర్ స్కీమ్ ఏమిటంటే.. ప్రతి వ్యక్తి తన పొదుపు మొత్తాన్ని తన పిల్లల భవిష్యత్తు కోసం డబ్బు సురక్షితంగా, రాబడి అధికంగా ఉండే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటాడు. అటువంటి పరిస్థితిలో పోస్టాఫీసు పెట్టుబడి పథకాలు సురక్షితమైన ఎంపిక. ఈ రోజు మనం పోస్టాఫీసుకి సంబంధించిన గొప్ప పథకం గురించి తెలుసుకుందాం.. ఈ పథకంలో ఒకేసారి రూ. 5 లక్షలు పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ. 15 లక్షలు అంటే రూ. 10 లక్షల ప్రత్యక్ష ప్రయోజనం పొందవచ్చు.. ఎలా 10 లక్షలు లాభం వస్తుందంటే..ఈ పథకం ఏమిటి?ఈ పథకం పోస్ట్ ఆఫీస్ టర్మ్ డిపాజిట్. దీనిని సాధారణ భాషలో పోస్ట్ ఆఫీస్ %ఖీణ% అని కూడా పిలుస్తారు. దీనిలో ఒక పెద్ద మొత్తాన్ని డిపాజిట్ చేస్తే.. ఆ డిపాజిట్ పై ప్రతి సంవత్సరం వడ్డీని పొందుతారు. ఈ పథకంలోని అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే.. ఇది ప్రభుత్వ పథకం.. కనుక ఇందులో పెట్టుబడి పెట్టడం వలన డబ్బు పోతుందనే భయం ఉండదు. ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ 5 సంవత్సరాల టర్మ్ డిపాజిట్‌పై 7.5% వార్షిక వడ్డీని అందిస్తోంది. ఇది చాలా బ్యాంకులు అందించే వడ్డీ కంటే ఎక్కువ.5 లక్షలను 15 లక్షలుగా ఎలా మారతాయంటే..ఎవరైనా ఒకేసారి 5 లక్షల రూపాయలను పోస్టాఫీస్ %ఖీణ%లో పెట్టుబడి పెట్టాలి. ఈ పథకంలో పెట్టిన




పెట్టుబడి 5 సంవత్సరాల పాటు ఉంచాలి. అప్పుడు దీనిపై సంవత్సరానికి 7.5% వడ్డీ లభిస్తుంది. 5 సంవత్సరాల తర్వాత, మీ పెట్టుబడి దాదాపు రూ.7,24,974కి పెరుగుతుంది. అయితే ఈ పతాకంలో పెట్టిన డబ్బులను వెంటనే తీసుకోవద్దు.. ఈ డబ్బును మరో 5 సంవత్సరాల పాటు అదే పథకంలో తిరిగి పెట్టుబడి పెట్టండి. అప్పుడు మరో 5 సంవత్సరాలలో ఈ మొత్తం రూ.10,51,175కి పెరుగుతుంది. ఇప్పుడు దానిని మళ్ళీ మూడవసారి 5 సంవత్సరాల పాటు డిపాజిట్ చేయండి. ఈసారి ఈ మొత్తం దాదాపు రూ.15,24,149కి పెరుగుతుంది. అంటే మీ ప్రారంభ మొత్తం రూ.5 లక్షలు ఇప్పుడు 15 సంవత్సరాలలో మూడు రెట్లు ఎక్కువ అవుతుంది.ప్రయోజనాలు ఏమిటంటే.. పోస్టాఫీస్ %ఖీణ%లో ఒక్కసారి మాత్రమే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసి 15 సంవత్సరాలు ఈ డబ్బుని తాకకుండా ఉంచాలి. ఈ స్కీమ్ లో నెల నెలా ఎటువంటి వాయిదా చెల్లించాల్సిన అవసరం లేదు. అంతేకాదు ఎటువంటి మార్కెట్ రిస్క్ తీసుకోవాల్సిన అవసరం కూడా ఉండదు. అయినప్పటికీ 15 సంవత్సరాల తర్వాత మీకు రూ. 15 లక్షలకు పైగా రాబడి లభిస్తోంది. అంటే రూ. 10 లక్షల ప్రత్యక్ష లాభం పొందుతారు.

## చెడు కొలెస్ట్రాల్?తో బాధపడుతున్నారా? ఇవి తింటే తగ్గుతాయంటున్న అధ్యయనాలు!

సైలెంట్ కిల్లర్?గా అధిక కొలెస్ట్రాల్

- వీటిని ఆహారంలో చేర్చుకుని చెక్ పెట్టొచ్చట!





కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మనం తినే ఆహారం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాయామం ద్వారా కొంతవరకు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోగలిగినప్పటికీ, ఆహారపు అలవాట్లను మార్చుకోకపోతే దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉండలేమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో శరీరంలో చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించుకోవడానికి ఎలాంటి ఆహారపు పదార్థాలను తీసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం? అవకాడో : అవకాడో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థం, మొక్కల సమ్మేళనాలు ఉంటాయని తెలిపారు. అవకాడోలు ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని, ఇది ఆరోగ్యకరమైన గుండెకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గింజలు : బాదం, వాల్ నట్స్, వేరుశెనగ, ఇతర గింజలు తినడం వల్ల గుండెకు మంచిదని నిపుణులు చెబుతున్నారు. రోజుకు 2 ఔన్సుల గింజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్? 5 శాతం వరకు తగ్గించుకోవచ్చునని, గుండెను రక్షించే అదనపు పోషకాలను కలిగి ఉంటాయని అధ్యయనంలో తేలింది.

## డబుల్ చిన్?తో ఇబ్బంది పడుతున్నారా? - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

సోయాబీన్స్ : సోయాబీన్స్, వాటితో తయారు చేసిన ఆహారాలు, టోఫు, సోయా పాలు వంటివి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆరు వారాల పాటు రోజుకు సుమారు 25 గ్రాముల సోయా ప్రోటీన్ తీసుకోవడం వల్ల %ాణూ% స్థాయిలు 3 నుంచి 4 శాతం తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. బెర్రీలు : ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు. వీటిలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందని, కొలెస్ట్రాల్ లేదా అనారోగ్యకరమైన సంతృప్త కొవ్వు ఉండదని పేర్కొన్నారు. పండ్లు, ముఖ్యంగా బెర్రీలు తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుందని, గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తుందని తెలిపారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే ఆహారం

ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు : ఈ ప్రత్యేక కొవ్వులు , ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంతో పాటు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా గుండె లయ సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనంలో పేర్కొంది. సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపలను వారానికి రెండుసార్లు తినడం వల్ల బాడీలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ : రోజూ సుమారు ఒకటిన్నర కప్పుల ఓట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ అనేది కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని వివరించారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే బాదం



ఆలివ్ ఆయిల్ : ఇందులో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి, ముఖ్యంగా ఒలీక్ యాసిడ్. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయంటున్నారు. ఈ నూనెతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. స్టెరాల్స్, స్టానాల్స్ : ఇవి సహజంగా లభించే మొక్కల సమ్మేళనాలు. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి పండ్లు, కూరగాయలు, గింజలు, నూనెలు, తృణధాన్యాలు వంటి అనేక ఆహారాలలో సహజంగా లభిస్తాయని, వీటిని వనస్పతి, గ్రానోలా బార్లు నుంచి నారింజ రసం, చాక్లెట్ లాంటి ఉత్పత్తుల్లో కూడా చేర్చుతారని వివరించారు. ఈ క్రమంలో రోజుకు 2 గ్రాముల ప్లాంట్ స్టెరాల్స్ లేదా స్టానాల్స్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ దాదాపు 10% తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## షుగర్ పేషెంట్స్?కు అలర్ట్??

డయాబెటిస్ ఉన్నవాళ్లు ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దంటున్న వైద్యులు






డయాబెటిస్ శరీరంలోని అన్ని అవయవాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. కళ్ల దగ్గరి నుంచి పాదాల వరకూ అన్నింటినీ దెబ్బతీస్తుంది. చాలా మందిలో పాదాల మీద పుండ్లు ఏర్పడటం గమనిస్తుంటాం. ఇవి మానకుండా మరింత వేధిస్తుంటాయి. ఈ కారణంగా దేశంలో ఏటా సుమారు లక్ష మందికి వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి వస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజురోజుకీ డయాబెటిస్ పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి వారి సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉండటం మరింత ఆందోళనకరమని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ పరిస్థితి ఎదురుకాకుండా ఉండేదుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్ గల వారిలో సుమారు 15-20 శాతం మందికి పాదాల మీద పుండ్లు ఏర్పడే ముప్పు పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది వీటిని నిర్లక్ష్యం చేయటం, పుండ్లు పెద్దగా అయ్యేంత వరకూ డాక్టర్‌ను సంప్రదించకపోవటం పెద్ద సమస్యగా మారుతుందంటున్నారు. దీంతో పుండ్లకు చికిత్స చేయటం కష్టంగా మారి, కొన్ని సందర్భాల్లో పాదాలు తొలగించాల్సిన పరిస్థితికి దారి తీస్తోందని చెబుతున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ఇలాంటి దుస్థితి మన దేశంలో ఎక్కువగా ఉండటం గమనార్హం. ఒకసారి వేళ్లో, పాదమో తొలగించినంత మాత్రాన సమస్య అంతటితో ఆగిపోలేదు. చాలా మందికి మరోసారి తొలగించాల్సిన అవసరం మూడు రెట్లు పెరుగుతుండటం ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. డయాబెటిస్ పుండ్లు తొలుత మానినవారితో పోలిస్తే వేళ్లు, పాదాలు తొలగించిన వారిలో అన్ని కారణాలతో మరణించే ముప్పూ ఎక్కువగానే ఉంటోందని నిపుణులు వెల్లడిస్తున్నారు. అందుకే తొలిదశలోనే పుండ్లను గుర్తించి, తగు చికిత్స తీసుకుంటే వేళ్లు, పాదాలు తొలగించటాన్ని చాలావరకూ నివారించుకునే వీలుంటుందని నేషనల్? హెల్త్ ఇన్?స్టిట్యూట్ సూచిస్తుంది.

# అర్ధరాత్రి వరకు నిద్రపోవడం లేదా? - పలు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట!

-నిద్రలేమితో ఆందోళన, డిప్రెషన్

నిద్ర విషయంలో కొన్ని నియమాలు తప్పనిసరంటున్న నిపుణులు!



నేటి ఆధునిక కాలంలో ప్రజల జీవన విధానం చాలా వేగంగా మార్పు చెందుతోంది. స్మార్ట్?ఫోన్లు, ల్యాప్?టాప్?ల వినియోగం, పని ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇక ఇలాంటి కారణాల వల్ల చాలా మంది సరైన సమయానికి నిద్రపోలేకపోతున్నారు. ఇలా రాత్రి లేట్?గా నిద్రపోవడం వల్ల ఉదయానికి నీరసం ఆవహిస్తుంది. దీని వల్ల కేవలం అలసట మాత్రమే కాకుండా, శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మరి, లేట్?గా నిద్రపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! బరువు పెరగడం : రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం వల్ల కొన్ని గంటలు మాత్రమే నిద్రపోతారని, దీంతో ఆకలిని నియంత్రించే లెప్టిన్, గ్రెలిన్ వంటి హార్మోన్లకు అంతరాయం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అర్ధరాత్రి వేళ అతిగా తినడానికి దారితీస్తుందని, సరైన నిద్ర లేనప్పుడు శరీరం అధిక కేలరీల ఆహారాన్ని కోరుకుంటుందని, దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తులలో నిద్రకు అంతరాయం కలిగించే దీర్ఘకాలిక పరిణామాలలో రక్తపోటు,



డిస్లిపిడెమియా, హృదయ సంబంధ వ్యాధులు, బరువు సంబంధిత సమస్యలు, జీవక్రియ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్ వంటివి ఉన్నాయని పేర్కొంది. మూడ్ స్వింగ్స్ : మానసిక స్థితిని నియంత్రించడానికి నిద్ర కీలకమని నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడం వల్ల మెదడు విశ్రాంతి తీసుకోదని, దీనివల్ల మానసిక స్థితిలో మార్పులు, కోపం, చిరాకు, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు. కార్టిసాల్ స్థాయిల మార్పులు : నిద్రలేమి వల్ల కార్టిసాల్ స్థాయిలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం ఒత్తిడిని నిర్వహించే శరీర సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు. ఒత్తిడి, పేలవమైన నిద్ర ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటుందని, ఇది జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని తెలుపుతున్నారు.

### ఏకాగ్రత లోపం

ఏకాగ్రత లోపం : నిద్ర లేకపోవడం వల్ల ఏకాగ్రత దెబ్బతింటుందని, జ్ఞాపకశక్తి తగ్గుతుందని %చీఫ్‌ఱశీఱుశ్రీ ాఱఎతీఱుతీఎ శీట వీవసఱఅఱఅవ% పేర్కొంది. పగటిపూట ఏదైనా పనిపై దృష్టి పెట్టడాన్ని కష్టతరం చేస్తుందని, దీంతో సమర్థవంతంగా చేయలేరని పేర్కొంటున్నారు. రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల ఏకాగ్రత, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్ల తప్పులు చేసే అవకాశం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. అలసట, బద్ధకం : రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే, ఉదయం లేచినప్పుడు అలసిపోయినట్లు, నీరసంగా అనిపిస్తుందంటున్నారు. దీంతో రోజంతా చురుకుగా ఉండలేరని వివరిస్తున్నారు. చర్మ సమస్యలు : నిద్రలేమి వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు, చర్మం పాలిపోవడం, నిగారింపు కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. గట్?పై ప్రభావం : నిద్ర లేమి గట్?ను ప్రభావితం చేస్తుందని, ఆలస్యంగా నిద్రపోవడం శరీర హార్మోన్ల సమతుల్యత, గట్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. తక్కువ నిద్ర మెలటోనిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లను నియంత్రిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ కనీసం 7 నుంచి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రను పొందడం చాలా అవసరం అని నిపుణులు చెబుతున్నారు. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్యలో నిద్రకు ఉపక్రమించడం మంచిదని సూచిస్తున్నారు. సరైన నిద్ర జీవక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కేసీఆర్ తెలంగాణ ఎమోషన్

కాళేశ్వరంపై కాంగ్రెస్ దర్యాప్తు ముగిసింది. ఇక ఇప్పుడు బీజేపీ వంతు వచ్చింది. లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న రేవంత్‌రెడ్డికి, తను నియమించిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో అందుకు తగిన ఆధారాలేవీ దొరకనట్టున్నాయి. అందుకే, అవినీతి ఆరోపణలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. అయితే, బీజేపీ అధికారంలోకి వచ్చాక సీబీఐ విశ్వసనీయత దెబ్బతిన్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నేతల పైకి కేంద్రంలోని బీజేపీ ఎగదోస్తుందని రాహుల్ గాంధీ పదే పదే ఆరోపిస్తున్నారు. కానీ, అదే పార్టీ నుంచి సీఎం అయిన రేవంత్ మాత్రం విచిత్రంగా రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తుపైన ఉన్న అడ్డంకులను ఎత్తివేశారు. మరి ఆయన బీజేపీతో ఏం ఒప్పందం చేసుకున్నారో ఏమో! ఘోష్ కమిషన్ నివేదికలో ప్రపంచం బిద్దలయ్యే విషయం ఉన్నదని, ప్రజలకు ఆ వాస్తవాలు తెలియాలని, కేసీఆర్ అవినీతిని అసెంబ్లీ సాక్షిగా ప్రజల ముందు పెడుతామని ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి.. ఆ కమిషన్‌పై చర్చను మాత్రం అసెంబ్లీలో అర్ధరాత్రి చేపట్టారు. నిజంగా వారు ఆరోపించినట్టే లక్ష కోట్ల అవినీతి జరిగి ఉంటే, దొంగచాటుగా అర్ధరాత్రి చర్చ ఎందుకు పెట్టారు? అర్ధరాత్రి దర్యాప్తును సీబీఐకి ఎందుకు అప్పగించారు? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తానని అహర్నిశలు అడ్డగోలుగా శ్రమిస్తున్న రేవంత్‌రెడ్డి కుట్ర రాజకీయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కేసీఆర్ రైతుబంధు. ఆడపిల్లలకు మేనమామ. ముసలివాళ్లకు కొన్న కొడుకు. సబ్బండవర్ణాల సంక్షేమాన్ని కాంక్షించినవాడు. గోదావరి నీళ్లను ఎదురెక్కించి తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు. కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక వ్యవస్థను నిలబెట్టినవాడు. కేసీఆర్



అంటే ఓ ఎమోషన్. అది రాజకీయాలకతీతమైనది. ప్రతీ ఒక్క తెలంగాణ పౌరుడి గుండెల్లో కేసీఆర్ ఉన్నారు. ఆ ఎమోషన్‌ను అవినీతి బురద జల్లడం ద్వారా తెలంగాణ ప్రజల నుంచి దూరం చేద్దామనుకుంటున్న రేవంత్ కుటిల బుద్ధిని తెలంగాణ సమాజమంతా గుర్తించాలి. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ఊపిరిగా, తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసిన కేసీఆర్‌కు ఈ కపట నాటకాల వేల తెలంగాణ పౌరులుగా మనమంతా మద్దతుగా నిలబడాలి. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎన్నికల క్షేత్రంలోనే తిప్పికొట్టాలి. మళ్లీ మన తెలంగాణను బాగుచేసుకోవాలి. ఇదే తక్షణ కర్తవ్యం.

# చైనా- ఇండియా మైత్రీ బంధం..



ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ.. ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి.

### వాణిజ్య బంధానికి కొత్త ఊపు..

షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరుస్తున్నాయి.

### వ్యూహాత్మక స్వతంత్రతపై స్పష్టత

ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న ధృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు.

### బ్రిక్స్, ఎస్‌సీఓలో భారత పాత్ర

ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది. పంచశీల సూత్రాల ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించగలిగితే ప్రాంతీ య స్థిరత్వానికి దోహదం చేస్తాయి.

ఘర్షణల కన్నా మైత్రి మేలే!

ఈ భేటీ ద్వారా భారత్-చైనా నాయకులు ప్రపంచానికి పంపిన సందేశం స్పష్టమైనది. ఘర్షణల కన్నా మైత్రి మేలని, వ్యత్యాసాల కన్నా సహకారం ప్రధానమని, అనుమానాల కన్నా విశ్వాసం మిన్న అని, శతాబ్దానికి ఒక్కసారి వచ్చే ఈ తరహా అంతర్జాతీయ మలుపులో, ఆసియా దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వ్యాపార ప్రయోజనాలు ప్రాధాన్యత పొందాలని కోరుకుంటే, ఇటువంటి నిర్ణయాలు ఒక నూతన దిశను సూచిస్తాయి. భారత్-చైనా మైత్రి బంధం ఇప్పటివరకు అనేక అడ్డంకులు ఎదుర్కొంది. అయితే, ఇప్పుడు ఆ బంధాన్ని భవిష్యత్ తరాల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని మలచాల్సిన సమయం వచ్చింది. రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల అవసరాలకు పూరకంగా వ్యవహరించగలిగితే, భారత్-చైనా బంధం కేవలం ద్వైపాక్షికంగా కాక, ప్రపంచ శాంతికి మార్గదర్శకంగా నిలవగలదు.